

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 19 జులై 2025








## కూటమిలో.. కలహాలు!

లోలోపల రగులుతున్న రాజకీయం
ఎత్తుకుపై ఎత్తులు వేస్తున్న కూటమి నేతలు
రాయుడు హత్యతో శ్రీకాళహస్తిలో ప్రకంపనలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి పరిపాలనలో కలహాలు కాపురాలు కొనసాగు తున్నాయి. కూటమిలో నేతలు ఒకరిపై ఒకరు లోపల కత్తులు దూసు కుంటు న్నారు. పేరుకు మాత్రం కౌగిలించుకుని కార్యకర్తలు మెప్పులు పొందుతున్నారు. ఒకరిపై ఒకరు ఆధిపత్యం కొరకు వారి వారి పార్టీ అధిష్టానాలకు లెటర్లు మీద లెటర్లు రాస్తున్నారు. దీని ఫలితంగా ఎన్డీఏ కూటమి కార్యకర్తలలో నిస్తేజం నెలకొన్నది. పేరుకు మేమంతా ఒకటే అనుకున్న కూటమి నేతలు కొన్ని కొన్ని సందర్భాలులో ఎడ మొహం పెడ మొహంగా ఉన్నారు. పాలక మండలి బోర్డు మా పార్టీకి వస్తుందని. దేవస్థానంలో మా పార్టీకి ఉద్యోగాలు కావాలని. టెండర్లు కావాలని. నా మనసులను వివిధ సెక్షన్లలో తాత్కాలిక ఉద్యోగులుగా పెట్టుకోవాలని. స్వీపర్లుగా పెట్టుకోవాలని. రాహుకేతు మండపాలులో మా మనుషులు నియమించుకొని పది రూపాయలు వెనక వేసుకోవాలని. నందనవనం గోశాలలో పెత్తనం కోసం కుమ్ములాడుకుంటున్నారు.


వివరాలు 2లో..


## వేటగాళ్ల నాటు బాంబులకు పాడి పశువు బలి


వివరాలు 2 లో..



సూర్య
ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ... ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచిన " సూర్య నేటి దినపత్రిక " యాజమాన్యానికి, పాఠకులకు, చందాదారులకు సిబ్బందికి 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
HISTORIC FIRST HAT-TRICK RECORD
పోటీ పరీక్ష ఏదైనా ఆలిండియా నెం.1
శ్రీ చైతన్య నే
శ్రీ చైతన్య విద్యాసంస్థలు -INDIA
• ANDHRA PRADESH • KARNATAKA
• TELANGANA • MAHARASHTRA
• TAMIL NADU • DELHI, RACHI
సెంట్రల్ ఆఫీస్: ప్లాట్ నెం: 304, కసాడి హైట్స్, అయ్యప్ప సొసైటి, మాదాపూర్, హైదరాబాద్ ఫోన్: 04066151515
విజయవాడ: చైతన్య నగర్, పోరంకి, ఫోన్ : 0866 - 2582488, 2582688, 258805152.
తిరుపతి : మున్సిపల్ కాంప్లెక్స్, గాంధీరోడ్డు, ఫోన్ : 0877 - 2252535, 2284474.


## సీఎంకు తెలుగు తమ్ముళ్ల ఘన స్వాగతం

**రేణిగుంట మేజర్‌న్యూస్:** రేణిగుంట మండలం తూకివాకం సమీపం లోని ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాన్ని ప్రారంభించేందుకు రేణిగుంట చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘన స్వాగతం పలికిన రేణిగుంట టిడిపి పట్టణ నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబుకు పుష్పగుచ్చాలు అందిస్తూ స్వాగతం పలికారు.




సూర్య 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీకాళహస్తి రూరల్ మండల ప్రజలకు, నేటిదినపత్రిక సూర్య పాఠకులకు, అధికారులకు, మిత్రులకు, 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పంచాయితీ సెక్రటరీ, తొండమాన్‌పురం గ్రామ పంచాయితీ, శ్రీకాళహస్తి మండలం.




## ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్


8లో..



సూర్య 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
నిజాలను నిర్భయముగా రాస్తూ..
ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ..
అలుపెరుగని పోరాటం సాగిస్తూ..
19వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
నేటి దిన పత్రిక సూర్య యాజమాన్యానికి, సిబ్బందికి,
జర్నలిస్టు సోదరులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు..
మీ...
K.SHARIEF TIRUPATI
K.MD.ASHRAF TIRUPATI



నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ..
అవినీతిపై సమరశంఖం మోగిస్తూ..
ప్రజల పక్షాన నిలబడి అక్షర పోరాటం చేస్తూ..
ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ..
ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ..
ప్రజాప్రస్థానంలో ముందుకు దూసుకుపోతున్న
నేటి దినపత్రిక సూర్య కు
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సూర్య
ఎంబేటి వెంకట క్రిష్ణయ్య S.O. (N.B.R.K. College)

# విజయవంతంగా ప్రభుత్వ ఉపాధ్యాయుల కాంప్లెక్స్ మీటింగులు



**కేవీబి పురం మేజర్ న్యూస్:** కే వి బి పురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు మండలంలో పలు సిఆర్సి లెవెల్ లో విద్యాశాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు 2025 – 26 విద్యా సంవత్సరానికి సంబంధించిన సంబంధించి మొదటి కాంప్లెక్స్ మీటింగ్ ను కే వి బి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారుల వారు టి లక్ష్మీపతి మరియు ఆర్ రవికుమార్ మరియు కాంప్లెక్స్ సి ఆర్ సి హెచ్ ఎం కునాటి సురేష్ చేత ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కాంప్లెక్స్ సమావేశమునకు మండల విద్యాశాఖ అధికారుల వారిని నోడల్ ఆఫీసర్లుగా ఏపీ విద్యాశాఖ కమిషనర్ వారు నియమించడం జరిగింది. అనంతరం కాంప్లెక్స్ సమావేశంలో మండల విద్యాశాఖ వారులు మాట్లాడుతూ కాంప్లెక్స్ మీటింగ్ యొక్క ముఖ్యంశాలలో మొదటగా నాణ్యతమైన విద్యను అందించడం మరియు పదవ తరగతి యొక్క విద్యార్థుల ఉత్తీర్ణ శాతం పెంచాలని మరియు ఫౌండేషన్ మరియు బేసిక్ స్కూల్స్ అలాగే ప్రైమరీ మోడల్ స్కూల్ లో విద్య యొక్క అభివృద్ధి నైపుణ్యాలను పెంపొందించాలని చెప్పడం జరిగింది. ఫౌండేషన్ పాఠశాలల్లో అక్షర పదాలను నేర్పించడం రాయడం వంటివి జరిపించాలని అలాగే బేసిక్ స్కూల్స్ మరియు ప్రైమరీ మోడల్ స్కూల్లో విద్యార్థుల నైపుణ్యాలను విద్యలో నాణ్యతను పెంచాలని సూచించడం జరిగింది. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నటు వంటి పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు మంచి ఫలితాలు రాబట్టాలని పాఠశాలలకు మంచి పేరు తీసుకురావా లని దీనికి ఉపాధ్యాయులందరూ ఎల్లవేళ లా కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికార వార్లు కాంప్లెక్స్ సమావేశంలో చెప్పడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యా విద్యావ్యవస్థలోని ప్రతి నియమాలకు మరియు నిబంధనలకు లోబడి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు కార్యకలాపాలు నిర్వర్తించాలని మండల విద్యాశాఖ అధికారి వారు చెప్పడం జరిగింది జరిగింది. ప్రతి విద్యార్థుల్లో అక్షర జ్ఞానం పెంపొందించి పెంచాలని పాఠశాలకు దూరంగా ఉన్నటువంటి పిల్లలను తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ప్రణాళికలు తయారుచేసి పాఠశాలలకు ఎన్రోల్మెంట్ పెంచాలని చెప్పడం జరిగింది. ముఖ్యంగా మండలంలో నిరక్షరాస్యత శాతం తగ్గించి అక్షరాస్యత పెంచాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో సీఆర్పీలు వి సూపర్ రవి, సునీల్, రిజ్జి, ప్రమీల, దేవసేన పాల్గొనడం జరిగింది.

## వేటగాళ్ల నాటు బాంబులకు పాడి పశువు బలి

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** అడవి జంతువులను వేటాడేందుకు పొలాల గట్లపై వేటగాళ్లు ఏర్పాటు చేసిన నాటు బాంబులను పొరబాటున పాడి పశువు నమలడంతో నోరుమొత్తం పేలిపోయి చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఈ సంఘటన పెళ్లకూరు మండలం పరిధిలోని ఎగవ కానూరు పంట పొలాల్లో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి..ఎగవ కానూరు గ్రామానికి చెందిన నిడిగింటి రమణయ్య పాడి పశువులను మేపుకొంటూ జీవనం సాగిస్తున్నారు.శనివారం గ్రామానికి సమీపంలోని ఉన్న పొలాల వైపు రమణయ్య తమ పాడి పశువులను మేతకు తీసుకెళ్లాడు.పంట పొలాలలో గ్రామానికి చెందిన కొంతమంది వేటగాళ్లు అడవి జంతువులను వేటాడటం కోసం అక్కడక్కడా నాటుబాంబులు అమర్చారు.ఈ నేపథ్యంలో పొలాల గట్లపై గడ్డి మేస్తున్న పాడి పశువు వద్ద పెద్ద శబ్దం రావడంతో రమణయ్య దంపతులు పరుగున అటువైపు వెళ్లారు.అప్పటికే వేటగాళ్లు అమర్చిన నాటుబాంబు నమిలి పాడి పశువు నోరు మొత్తం పేలిపోయి రక్తపుమడుగులో పడిపోయింది. దీంతో జీవనోపాధి కోల్పోయిన పాడిరైతు దంపతులు బోరున విలపించడం అందరిని కలచివేసింది.

## టీ మాస్టర్ల మధ్య గొడవ.. ఒకరికి కత్తిపోట్లు...



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** వేర్వేరు టి హొటల్లలో మాస్టర్లుగా పని చేసే ఇద్దరి మధ్య మాట మాట తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఈ దాడిలో వేణుగోపాల్ అనే యువకుడు కత్తిపోట్లకు గురయ్యాడు. ఈ సంఘటన యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. యూనివర్సిటీ సీఐ రామయ్య కథనం మేరకు పుట్టపర్తి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన 20 సంవత్సరాల వేణుగోపాల్ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక టీ హొటల్లో మాస్టర్ గా పనిచేస్తున్నాడు. సుమన్ అనే నేపాల్ రాష్ట్రానికి చెందిన మరో టీమాస్టర్ కూడా మరొక హొటల్లో మాస్టర్ గా పనిచేస్తున్నాడు. వీరిద్దరి మధ్య మద్యం మత్తులో మాట మాట పెరిగింది. మాటలు తీవ్రస్థాయికి చేరుకోవడంతో నేపాల్ రాష్ట్రానికి చెందిన సుమన్ పుట్టపర్తి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన వేణుగోపాల్ పై కత్తితో విచక్షణ రహితంగా దాడి చేశాడు. తీవ్ర రక్త గాయాల పాలైన వేణుగోపాల్ ను స్థానికులు రుయా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వేణుగోపాల్ స్టేట్మెంట్ను సీఐ రామయ్య నమోదు చేశారు. మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



**నాయుడుపేట ,మేజర్ న్యూస్** తిరుపతి నగరంలో శుక్రవారం జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నిలవల విజయశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే సీఎం చంద్రబాబుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం సూళ్లూరుపేట పట్టణంలోని కాళంగి నదిపై వంతెన నిర్మాణం చేయడం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ సీఎంకు వినతిపత్రం అందజేశారు. అలాగే సూళ్లూరుపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.

## గజరాజుల దాడులతో
# రైతులకు తీవ్ర నష్టం..!

**కందకాలు తవ్వి,సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుచేయండి**
**సీఎం చంద్రబాబు కి దేవర మనోహర్ వినతి..**



**చంద్రగిరి,మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం, అటవీ సమీప ప్రాంతాల గ్రామాలపై గజరాజుల బెడద పెరిగిపోతోంది. ఎర్రవరిపాలెం, చిన్నగొట్టిగల్లు, పాకాల, చంద్రగిరి మండలాల్లో అడవి ఏనుగులు తరచూ రావడం వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రైతుల పంటలు నాశనం కావడం, ఇంటి వద్దకే ఏనుగులు రావడం గ్రామస్తులను ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలో బాధిత గ్రామస్తుల తరపున శనివారం చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి వినతిపత్రం అందజేశారు. “సమీప అడవుల నుంచి ఏనుగులు తరచూ గ్రామాల్లోకి వస్తున్నాయి. పంటలు ధ్వంసమవుతున్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రాణాలకు ప్రమాదం తలెత్తుతోంది. శాశ్వత పరిష్కారంగా సౌర కంచెలను ఏర్పాటు చేయాలని విన్నవించారు. గ్రామాల వద్ద సరిహద్దుల్లో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, కందకాలు తవ్వడం ద్వారా గజరాజుల ప్రవేశాన్ని అడ్డుకోవచ్చని దేవర మనోహర్ తెలిపారు. ఏనుగుల కదలికలపై పహరా, హెచ్చరికల బోర్డులు, అలారంలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటికే కొంతమంది రైతులు వరుసగా రెండు సీజన్లు పంట నష్టాలను మూటగట్టుకోవాల్సి వచ్చిందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన సిఎం సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు.

# స్పాట్ అడ్మిషన్లలో అధికారుల నిర్లక్ష్యం

**– వాయిదా వెనుక ఆంతర్యమేంటంటున్న తల్లిదండ్రులు**
**– స్పాట్ అడ్మిషన్లు ఎప్పుడు చేపడతారో చేపట్టండి సార్**





**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** టీటీడీ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మూడు విడదల ప్రవేశాల ప్రక్రియ ముగిసి దాదాపు 25 రోజుల పూర్తి కావస్తున్నా మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు చేపట్టడంలో అధికా రులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారు. ఈనెల 14న స్పాట్ అడ్మిషన్లు చేపట్టాల్సి ఉండగా టీటీడీ అధికారుల నిర్లక్ష్య దోరణితో అది కాస్త వాయిదా పడింది. వాయిదా వేయడంలో ఆంతర్యమేమిటో అర్థం కాలేదని విద్యార్థుల తల్లిదండ్రులు, అటు కళాశాల సిబ్బంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రాయలసీమ జిల్లాల నుంచి పలువురు తల్లిదండ్రులు ప్రతి రోజు వ్యవయప్రయాసల కోర్చి కళాశాలల చుట్టూ తిరుగుతున్నారు. వాయిదా వ్యవహారంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ముఖ్యనేతల ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీడబ్ల్యూ జూనియర్ కళాశాల, ఎస్వీ జూనియర్ కళాశాల, ఎస్వీ బదిర కళాశాలల్లో ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కాస్త డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. రాష్ట్ర స్థాయి మంత్రులు, ఎమ్మెల్యేల సిఫారసుల తో అధికారులకు కాస్త తలనొప్పిగా మారినట్లు సమాచారం. దీంతో ఎవరికి ఎన్ని సీట్లు కేటాయించాలనే విషయంపై కళాశాల, టీటీడీ అధికారులు తర్జన భర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. వచ్చే వారంలోపు స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు అనధికారిక సమాచారం. మరి టిటిడి ఉన్నతాధికారుల ఆదేశాల వచ్చేంతవరకు విద్యార్థుల వారి తల్లిదండ్రులు ఎదురుచూడాల్సిందే.

## ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పట్ల ప్రభుత్వ
# కక్షపూరిత వైఖరిపై తిరుపతి ఎంపీ ఫిర్యాదు



**తిరుపతి రెవెన్యూ, మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహారిస్తుందని ప్రధాని నరేంద్రమోడీకి, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తోపాటుగా పలువురికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి లేఖ రాశారు. లేఖలోని వివరాలు పరిశీలించినట్లయితే రాష్ట్రంలో పనిచేసే సీనియర్ పోలీస్ అధికారులను ముఖ్యంగా ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపిఎస్), నాన్–కేడర్ ఎస్పీలు, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు మొత్తం 199 మంది అధికారులను ”వెకెన్సీ రిజర్వ్, కంపల్సరీ వెయిట్” అనే పేరుతో పోస్టింగ్ లేకుండా, జీతం ఇవ్వకుండా వేదించడం దురదృష్టకరమని ఎంపీ విచారం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని 2025 మార్చి 12న పార్లమెంటులో జీరో అవర్ లో ప్రస్తావించడం జరిగిందని ఎంపీ గుర్తు చేశారు. నలుగురు ఐపీఎస్ అధికారులు, నలుగురు నాన్ కేడర్ ఎస్పీలు, ఒక ఏపీఎస్పీ కమాండెంట్ తోపాటు 27 మంది అడిషనల్ ఎస్పీలు, 42 మంది డిఎస్పీలు (సివిల్, ఏపీఎస్పీ), 119 మంది సివిల్ పోలీస్ ఇన్స్పెక్టర్లును ఇవాల్టికీ వీరిని మంగళగిరిలోని డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేసి, పోస్టింగ్ ఇవ్వకుండా, జీతం ఇవ్వకుండా కూర్చోబెట్టి ఉంచుతున్నారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉదయం, సాయంత్రం హాజరు నమోదు చేస్తూ వీరికి హౌస్ రెంట్ అలవెన్స్ కూడా చెల్లించడం లేదని తెలిపారు. కుటుంబ పోషణ, పిల్లల చదువు, వృద్ధుల వైద్యం వంటి ప్రాథమిక అవసరాలు కూడా తీర్చుకోలేని దుస్థితిలో వీరు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ అభియోగాలు, విచారణలు లేకపోయినా ఇలా వీరిపై కక్ష సాధింపుతో వేదించడం రాజ్యాంగ ఉల్లంఘన కిందకి వస్తుందని ఎంపీ అన్నారు. ఐఏఎస్, రెవెన్యూ అధికారులకు పోస్టింగ్ లేకపోయినా జీతాలు చెల్లించబడుతుండగా, పోలీస్ అధికారులకు జీతాలు చెల్లించబడటం లేదని ఈ వివక్ష మరింతగా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఇలా ఉండగా రాష్ట్రంలో ఇంత మం ఐఏఎస్, ఐపీఎస్ లకి పోస్టింగ్ ఇవ్వకుండా రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్ ల కొరత ఉందని పక్క రాష్ట్రాలలో పని చేసే వారిని ఆంధ్రప్రదేశ్ కి పంపవలసింగా కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయడం రాష్ట్ర ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణికి నిదర్శనమని అన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకూ ఇ వ్యతిరేకమని, సీనియర్ పోలీస్ అధికారులను ఉద్దేశపూర్వకంగా పోస్టింగ్ లేకుండా ఉంచడం ద్వారా ప్రజల పన్నుల సొమ్మును వృథా చేయడమేనన్నారు. ఈ చర్యల ద్వారా పాలనా పారదర్శకతను, నైతికతను, రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందువలన కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ తక్షణం ఈ వ్యవహారంలో జ్యోక్యం చేసుకొని అందరికీ తగిన పోస్టింగులు వెంటనే కృస్తూ పెండింగ్ జీతాలు, అలవెన్సులు చ్లెంచాలని కోరారు. ఈ అక్రమ వైఖరికి బాధ్యత వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## గంగాప్రసాద్‌కు చిట్టమూరు నాయకుల ఘన సన్మానం



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ నాయకులు కొండేపాటి గంగా ప్రసాద్‌ను స్థానిక శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్, పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో మండల నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. శుక్రవారం సూళ్లూరుపేట లోని గంగా ప్రసాద్ నివాసానికి తరలి వెళ్ళిన నాయకులు కొండేపాటిని గజమాలలు, శాలువాలతో సన్మానించి, సత్కరించి, భారీ కేకును కట్ చేసి పంచిపెట్టారు. చిట్టమూరు,మల్లాం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఎంపికలో క్రియాశీలకంగా పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి కేటాయించడంపై ఆయనను కలిసి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపి సన్మానించినట్లు తెలిపారు. పార్టీకి, ఈ ప్రాంతానికి పెద్ద దిక్కుగా ఉన్న గంగా ప్రసాద్ కు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా ఎంపికైన మల్లాం, చిట్టమూరు పిఎసిఎస్ అధ్యక్షులు రామిశెట్టి హరినాథ్, గుండుబోయిన కస్తూరయ్యలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## పారిశుధ్యం, తాగునీటిపై శ్రద్ధ చూపాలి



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** గ్రామాల్లో పారిశుధ్యం,తాగునీటిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఆదేశించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని కార్యదర్శులను ఆదేశించారు. మండలంలో ఆయా గ్రామాల్లో పారిశుధ్యం,తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి మరమ్మతులను పూర్తి చేయాలన్నారు.ఐదిలీపై వచ్చిన సచివాలయ సిబ్బంది వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి,చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల పనితీరును పర్యవేక్షించి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ జేఈ, ఇన్చార్జి ఈఓపిఆర్డి జనార్దన్, పంచాయతి కార్యదర్శులు గురవయ్య,తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రతో పరిసరాలు పరిశుభ్రం



**గూడూరు, మేజర్‌న్యూస్:** స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం గ్రామ గ్రామాన విస్తృతంగా నిర్వహించారు. మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో పంచాయతీ కార్యదర్శులు కార్యక్రమాన్ని స్థానిక నాయకులు, ప్రజల సహకారంతో విస్తృతంగా చేశారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రత ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా ఏర్పడే అనర్థాలను వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తమ్మినపట్నం గ్రామములో వెలిసియున్న శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం నందు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం చేపటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గిరికృష్ణ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కోట సతీష్ యాదవ్, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తాని రామయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వన వేణుగోపాల స్వామికి పాలాభిషేకం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి పాలాభిషేకం చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా శని వారం అలంకరించారు. పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించు కున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్య నిర్వాహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది.

## ద్విచక్ర వాహనం బోల్తా ఇద్దరికి గాయాలు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనం బోల్తా పడి ఇద్దరికీ గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే గంగవరం మండలం



తాళ్లపల్లి పంచాయతీ ఏడూరు గ్రామానికి చెందిన చెంగప్ప కుమారుడు కుమార్ అదే ఊరికి చెందిన సయ్యద్ భాష కుమారుడు అసిఫ్ ఇద్దరూ రామసముద్రం నుండి ద్విచక్ర వాహనంలోపుంగనూరు వైపు వస్తుండగా మార్గమధ్యంలో మినికి గ్రామ దగ్గర ద్విచక్ర వాహనం స్కిడ్ అయి బోల్తాపడడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి గమనించిన స్థానికులు హుటా హుటిన పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## తొట్టంబేడు సమస్యలు పరిష్కరించాలనిసీఎంకు వినతి



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తిరుపతి విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావిళ్ళ ముని రాజా నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మండలంలోని సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. క్లస్టర్ ఇంచార్జ్ లు రమేష్ ,వెంకటాచలం యూనిట్ ఇంచార్జిలు కమల్ కుమార్‌తో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మండలంలో ఎదురైనటువంటి వికలాంగులకు సంబంధించిన సమస్యలను వినతి పత్రం రూపంలో ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి సానుకూలంగా వెంటనే కలెక్టర్ కి ఇలాంటి వారిని గుర్తించి ఫేస్ ఐడి ద్వారా వారికి న్యాయం చేయమని కలెక్టర్ కి ఆదేశించడమైనది అని తెలిపారు.

# నేడు జరగనున్న యుపీఎస్సీ 2025 - పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నేడు జరగనున్న UPSC-Combined Medical Services పరీక్ష, 2025 నిర్వహణకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయడమైనదని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తెలిపారు. జిల్లాలో మొత్తము 3 పరీక్ష కేంద్రాలలో 1052 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. UPSC-Combined Medical Services పరీక్ష, 2025 పరీక్షల నిర్వహణకు సంబంధించిన లైసన్ అధికారులు, సంబంధిత ఆదికారులతో శనివారం ఉదయం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సమీక్ష సమావేశము నిర్వహించారు. UPSC-w Combined Medical Services పరీక్ష, 2025 పరీక్షలు పేపర్ -1 ఉ. 09:30 గంటల నుంచి ఉ. 11:30 గంటల వరకు, పేపర్ -2 మ. 2.00 గం.ల నుండి సాయంత్రం 04.00 గం. ల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్క అభ్యర్థి తప్పని సరిగా గుర్తింపు కార్డు తెచ్చుకోవాలని లేనిచో పరీక్ష కేంద్రానికి అనుమతించబోమని సూచించారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, వైర్లెస్ హెడ్ సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసి బస్సు సౌకర్యం, విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత శాఖల అధికారులు చూడాలని, త్రాగు నీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండాలని, అభ్యర్థుల సౌకర్యార్థం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రముల వివరాలు: శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల, టిటిడి, వెస్ట్ చర్చి రోడ్డు, బాలాజీ కాలనీ, తిరుపతి. శ్రీ పద్మావతి ఉమెన్స్ జూనియర్ కాలేజ్, (వింగ్-A), శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ దగ్గర, SPW డిగ్రీ కాలేజ్ పక్కన, తిరుపతి, శ్రీ పద్మావతి ఉమెన్స్ జూనియర్ కాలేజ్, (వింగ్-B), శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ దగ్గర, S P W డిగ్రీ కాలేజ్ పక్కన, తిరుపతి ఈ కార్యక్రమంలో UPSC, Observer, న్యూఢిల్లీ నుండి శైలేష్ గౌతమ్, డిప్యూటీ సెక్రటరీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అయ్యా..నా ఉద్యోగం నాకు ఇప్పించండి

**-సీఎంకు విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుడి వేడుకోలు**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తనపై ఒక గ్రామీణ సంఘటన నేపథ్యంలో ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో ఉద్యోగం నుండి తొలగించారు.ఆ కేసు కోర్టులో కొట్టివేయబడినప్పటికీ ఇప్పటివరకు ఉద్యోగంలో తనను పునర్నియామకం చేయలేదని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుడు గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న ప్రజా సమస్యల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా చిత్తూరు జిల్లా నుంచి వచ్చిన విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు గణేష్ తన సమస్యపై ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేసి తన ఉద్యోగణితానికి ఇప్పించాలని వేడుకున్నారు సందర్భంగా గణేష్ మాట్లాడుతూ..సూటబులిటీ టెస్ట్ విజయవంతంగా పూర్తి చేసి వీడియో రికార్డులు,కమిటీ రిపోర్ట్ ఆధారంగా ఎస్ఐ ఉత్తర్వులతో ఉద్యోగంలోకి తీసుకోవాల్సి ఉన్నా,నిర్వాహకులు ఇంతవరకు తనను తీసుకోలేదని వాపోయారు.తనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టిన కాంట్రాక్టర్ ముని రామయ్య వర్గం నుండి తనకు అలాగే తన కుటుంబానికి ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ నుంచి పదేపదే హత్య కేసులో ఇరికిస్తామని బెదిరింపులు వస్తున్నాయని తెలిపారు.ఒక దళిత విద్యుత్ కార్మికుడిగా తనకు న్యాయం చేసి భద్రత కల్పించాలని,పోలీస్ అధికారుల బెదిరింపులపై తక్షణం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు.వినతి పత్రం స్వీకరించిన ముఖ్యమంత్రి..నీ విషయం తప్పక చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని గణేష్ తెలిపారు.

## ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దపంజాణి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు స్థానిక నాయకులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. పాఠశాలల విద్యార్థులతో ప్లాస్టిక్ నివారణ గురించి ప్రత్యేకంగా ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. రాయలపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ అరుణ ఆధ్వర్యంలో ఎంపీడీవో బాలాజీ చెట్లు నాటి పర్యావరణ రక్షణ,ప్లాస్టిక్ నిషేధం చేయుటకు ప్రజలలో అవగాహన కల్పించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పరిసరాలు పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ శారదా దేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు రెడ్డి శేఖర్, శశికళ,సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్, వివో లీడర్లు, స్వయం సహాయక గ్రూపు సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలసిన ఎమ్మెల్యే పాశం



**గూడూరు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ విమానాశ్రయంలో కలసి స్వాగతం పలికారు. శనివారం ఉదయం తిరుపతి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రికి రేణిగుంట విమానాశ్రయం వద్దకు చేరుకుని పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులు, సంక్షేమ కార్యక్రమాలపై వినతి పత్రాలు అందించారు. అదే విధంగా కూటమి పాలనలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంపై కూడ వివరించినట్లు తెల్పింది. ఎంఎల్సి కళ్యాణ్ చక్రవర్తి కూడ విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

## భక్తుల కంటతడి పెట్టిన ద్రౌపదీ వస్త్రాపహరణ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సి,రామపురంలో జరుగుతున్న మహాభారత ఉత్సవాల్లో భాగంగా శనివారం ద్రౌపది మాన సంరక్షణ హరికథ భక్తులను కంటతడి పెట్టింది భాగవతారిని అనసూయ ద్రౌపది అమ్మ వారిని దుశ్శాసనుడు నిండు సభలోకి లాక్కుని రావడం అతి నీచాతి నీచంగా ఆమెను దుర్భాసలాడటం వంటి ఘట్టాలను ప్రేక్షకులకు కన్నులకు కట్టినట్లు వర్ణించారు ద్రౌపదిని చీరలు చెప్పడం అమ్మవారు శ్రీకృష్ణ పరమాత్మను జ్ఞానించడం మహానుభావుడు ద్రౌపతి అమ్మవారిని దర్శించడం వంటి ఘట్టాలు ప్రేక్షకులపెట్టిచ్చాయి.

## ఎంఎంసి చైర్మన్‌ను కలిసిన మల్లాం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా నూతన పదవి దక్కించుకున్న సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ ను పెళ్లకూరు మండలంలోని చెంబేడు గ్రామానికి చెందిన జనసేన పార్టీ మండల అధ్యక్షులు విజయ్ మల్లాం నాయుడుపేట లోని జనసేన కార్యలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి పూలమాల వేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు కుంపటి శ్రీను పాల్గొన్నారు.

## పరిశ్రమ రోడ్డు పునరుద్ధరణ.. కెఆర్ ట్రస్ట్ చొరవతో సమస్యకు పరిష్కారం

పెళ్లకూరు మేజర్‌న్యూస్ : మండల పరిధిలో ఉన్న శిరస నంబేడు అమ్మన్ ట్రై స్పాంజ్ ఉక్కు పరిశ్రమ వాహన రాకపోకలకు గత నెల రోజులకు పైగా అంతరాయం ఏర్పడిన సంగతి తెలిసిందే. వాహనాలు వెళ్లే రోడ్డు మార్గంలో తెలుగుదేశం నాయకుడు వేలూరు మురళి రెడ్డి కి సంబంధించిన పట్టా భూమి ఉండడంతో నెల రోజుల క్రితం రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మించి కంపెనీ వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించడంతో కంపెనీ యాజమాన్యం సమస్యలు ఎదుర్కొని, ప్రత్యామ్నాయ మార్గంలో అనేక సమస్యలతో



ఉత్పత్తి అయిన సరుకును పలుమార్లాల్లో తరలించడం జరిగింది. కంపెనీ యాజమాన్యం, భూమి హక్కుదారుడు మురళి రెడ్డి మధ్య సయోధ్య కుదరకపోవడంతో ఆ సమస్య నెల రోజులకు పైగా పరిష్కారం కాక నిలిచి పోయింది. మరోవైపు కంపెనీలో పనిచేస్తున్న స్థానికులు దృష్టిలో పెట్టుకుని కెఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వేలూరు కళ్యాణ్ రెడ్డి ఈ సమస్యకు తాత్కాలిక పరిష్కారానికి కృషి చేశారు. శనివారం రోడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడను తాత్కాలికంగా తొలగించి వాహనాల రాకపోకలకు మార్గం ఏర్పాటు చేశారు.

# వి.కోట హొటళ్లలో కోరలు చాస్తున్న ప్లాస్టిక్ భూతం

**ఇడ్లి తయారీ పాత్రల్లో సలసల కాగి కరిగి ఆహారంలో కలుస్తున్న ప్లాస్టిక్ విష రసాయనం**

**ప్రజల ఆరోగ్యాన్ని కబలిస్తున్న వైనం... పట్టించుకోని ఫుడ్ ఇన్‌స్పెక్టర్... చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు**

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోటలో నడుస్తున్న టిఫిన్ హొటల్లో సెంటర్లలో ప్లాస్టిక్ కవర్లను మితిమీరి వినియోగిస్తున్నారు. ఇడ్లీల తయారీపాత్రలలో ప్లాస్టిక్ కవర్లు నింపి ఇడ్లి తయారు చేస్తున్నారు. ఇడ్లీలతో పాటు ప్లాస్టిక్ కవర్లు సైతం కుతకుత ఉడికి అందులోని విష రసాయనాలు ఆహారంలో కలుస్తున్నాయి. చట్నీ సాంబార్, పార్సిల్ కట్టాలన్నా ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లలో ప్లాస్టిక్‌కవర్లు పెట్టి మరీ వడ్డిస్తారు. ప్రతి హొటలూ క్యాన్సర్ రోగ వ్యాప్తి కారకాలుగా మారాయి. ఏ హొటల్లో చూసినా ప్లాస్టిక్ భూతం తాండవం చేస్తూ కాలకూట విషం కక్కుతుంది. ప్లాస్టిక్ వినియోగం నిషిద్ధమని తెలిసినా, హొటల్ యజమానులు దానినే ఉపయోగిస్తున్నారు. అది విషమని తెలిసీ చదువరులు సైతం ప్లాస్టిక్ కవర్లపైనే భోంచేన్నారు. సంబంధిత అధికారులు స్పందించిన దాఖలాలు మృగ్యం. కలదు కలదనెడి వాడు కలడో లేడో అన్న చందంగా ఆహార భద్రతాధికారి పరిస్థితి ఏర్పడింది.







# పట్టణంలో వాలీబాల్ టోర్నమెంటు ప్రారంభం

**ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎస్వీ యూనివర్సిటీ క్రీడా మైదానంలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి క్రీడాకారులతో కలిసి వాలీబాల్ క్రీడను ఆడారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడా కారులు ప్రోత్సాహం పెంచేందుకు ఇలాంటి క్రీడలను ఏర్పాటు చేయాలని, ఈ క్రీడలను ఏర్పాటు చేసిన డిగ్రీ కాలేజ్ వారిని అభినందించారు. శ్రీకాళహస్తి ఎస్వీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బొజ్జల వాలీ బాల్ టోర్నమెంట్ నేడు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులు ప్రోత్సహించే విధంగా క్రీడా పోటీలు నిర్వహించేందుకు సంసిద్ధమవుతుందని, ఇక శ్రీకాళహస్తిలో ఉన్న క్రీడాకారులను జాతి స్థాయికి తీసుకుని వెళ్లే విధంగా వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.





# కే.యామినికి డాక్టరేట్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశోధన విద్యార్థిని కే.యామినికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎక్సమినేషన్స్ ఆచార్య అనురాధ తెలిపారు. ఈమె ఆచార్య సునీత బాయ్ మార్గదర్శకత్వంలో 'పెర్చెప్షన్స్ అఫ్‌లో అచీవర్స్, థెయ్ పేరెంట్స్ అండ్ టీచర్స్ టోవార్డ్స్ ది కాసెస్ ఫర్‌లో అచ్చివ్మెంట్ ఇన్ బయాలజికల్ సైన్సస్' అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారు. ఇందుకుగాను పరిశోధన విద్యార్థిని కే.యామినికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు వెల్లడించారు. కే.యామినికి డాక్టరేట్ రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు అభినందించారు.



# అదుపు తప్పి బోలెరో వాహనం బోల్తా

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** స్థానికుల కథనం మేరకు చౌడేపల్లి వైపు నుండి పలమనేరు వైపు వెళ్తున్న బోలెరో ఏపి 39 యూ.యల్ 0207 నెంబర్ గల బోలెరో వాహనం ఓవర్ లోడ్ కారణంగా అదుపుతప్పి అతి వేగంగా వచ్చి చిట్రెడ్డిపల్లి నాగలరాళ్ళ డౌన్లో బోల్తా పడింది. స్థానికులు హుటాహుటిన అక్కడికి వెళ్ళి చూడగా డ్రైవర్‌కు ఎటువంటి గాయాలు లేవు. ఈ వాహనంలో గల టమాటా కాయలు చౌడేపల్లి మండలం, పరికిదొన గ్రామపంచాయతీ, ఏపూరివాని పెంటకు చెందిన మదుసూధన్ రెడ్డికి చెందినవని, అతను టమాట పంటను కర్ణాటక రాష్ట్రం కోలార్‌కు చెందిన వ్యాపారస్తుడికి అమ్మినట్లు తెలిపారు. వాహనం పెద్దపంజాణి మండలం ముత్తుకూరుకు చెందినదని, ఓవర్ లోడ్ వలన వాహనం అదుపు తప్పిందని డ్రైవర్ తెలిపాడు.



## తిరుపతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో

# లేపాక్షి ఎంపోరియం

**హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ చంద్రబాబుకు విజ్ఞప్తి**

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో లేపాక్షి ఎంపోరియంను ఏర్పాటు చేసేందుకు సహకరించాలని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి విజ్ఞప్తి చేశారు. తిరుపతి పర్యటనకు విచ్చేసిన చంద్రబాబును ఆయన విమానాశ్రయంలో కలిసి స్వాగతం పలికారు. హస్తకళాకారులు తయారు చేసిన తిరుమల శ్రీవారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం రాష్ట్రంలో హస్తకళలకు ప్రభుత్వంఅందిస్తున్న తోడ్పాటును ఆయన సిఎంకు వివరించారు. అలాగే తిరుమలలో ఉన్న లేపాక్షి ఎంపోరియంను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలని, తిరుపతిలోనూ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మరో లేపాక్షి ఎంపోరియంను ఏర్పాటు చేసేందుకు సహకరించాలన్నారు. ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుమల, తిరుపతికి దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు మన రాష్ట్ర హస్తకళల పట్ల మక్కువ పెంచేందుకు ఈ లేపాక్షి ఎంపోరియం ఏర్పాటు దోహదపడుతుందన్నారు.



# టీటీడీలో పనిచేస్తున్న నలుగురు అన్యమత ఉద్యోగులు సస్పెండ్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:**

టీటీడీలో పనిచేస్తున్న బి.ఎలిజర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (క్వాలిటీ కంట్రోల్), ఎస్. రోసి, స్టాఫ్ నర్స్, బర్డ్ ఆసుపత్రి, ఎం.ప్రేమావతి, గ్రేడ్-1 ఫార్మసిస్ట్ , బర్డ్ ఆసుపత్రి, అదేవిధంగా డా.జి.అసుంత. ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీ లలో విధులు నిర్వహిస్తున్న ఈ నలుగురు ఉద్యోగులను టిటిడి సస్పెండ్ చేసింది. సదరు నలుగురు ఉద్యోగులు క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తున్నారని అందుకు సంబంధించిన ఆధారాలు ,వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వారిని సస్పెండ్ చేయడం జరిగింది.

సదరు ఆరోపణల నేపథ్యంలో టీటీడీ ఉద్యోగులు పనిచేస్తూ సంస్థ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని భావించడమేకాక, హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తూ భాధ్యతా రహితంగా వ్యవహరించడం జరిగింది. ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో సదరు నలుగురు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేయడం జరిగింది.

# పోరాటాల పునాది వైఎస్సార్‌సీపీ.. అరెస్టులతో భయపడేది కాదు

**మిథున్‌రెడ్డి అరెస్ట్‌కు కూటమి కుట్ర ఎంపీ గురుమూర్తి**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:**

గత సార్వత్రిక ఎన్నికల తర్వాత తర్వాత నెలకొన్న పరిస్థితుల నుంచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తక్కువ కాలంలోనే రాజకీయంగా కోలుకొని బలమైన ప్రజాగొంతుకగా నిలిచిందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అన్నారు. ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ ప్రభుత్వం ముచ్చెమటలు పట్టించే స్థాయికి చేరిందని వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల్లో టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేశ్‌తో పాటు టీడీపీ నాయకులకు క్కుతోచని స్థితి ఏర్పడిందని విమర్శించారు. రాజకీయంగా ఎదుర్కొలేక, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చే కుట్రలో భాగంగా లోక్‌సభ పక్ష నేత మిథున్‌రెడ్డి లాంటి బలమైన నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమ అరెస్టులతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అక్రమ అరెస్ట్‌లతో మా పార్టీని రాజకీయంగా ఎంత మాత్రం దెబ్బతీయలేరని తెలుసుకోవాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయం పోరాటాల పునాదులపై నిర్మితమైందని అరెస్ట్‌లు, నిర్బంధాలు వైఎస్సార్‌సీపీకి కొత్తేమి కాదన్నారు. మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలు లేకపోయినా మా పార్టీ లోక్‌సభ పక్ష నేతను అరెస్ట్ చేయాలనుకోవడం ద్వారా, చంద్రబాబు ప్రభుత్వం తన కక్షపూరిత పాలన అని నిరూపించుకుంటున్నారు. మిథున్‌రెడ్డిపై రాజకీయ దురుద్దేశంతో పెట్టిన కేసును, న్యాయ పోరాటం ద్వారా ఎదుర్కొంటారని తెలిపారు. ఇలాంటి కుట్రపూర్తిగా కేసులకు భయపడే తత్వం తమ నాయకులది కాదన్నారు.



# శ్రీకాళహస్తి కూటమిలో కలహాలు

(మొదటిపేజీ తరువాయి)

తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మమ్మల్ని పట్టించుకోవడంలేదని టీ అంగడి దగ్గర చర్చలు జరుగు తున్నాయి. శ్రీకాళహస్తి పట్టణంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం వారి వారి వార్డులలో మొక్కుబడి కార్యక్రమాలు చేస్తున్నారు. బొజ్జల కుటుంబ సభ్యులు కార్యక్రమానికి హాజరైతే వచ్చి కనబడి పోతున్నారు. అయితే ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఏమి పట్టనట్లు వ్యవహరి స్తున్నారు. బిజెపి నేత కోలా ఆనంద్ భారతీయ జనతాపార్టీ కార్యక్రమాలలో నిమగ్నమై బిజీగా ఉన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి వివాదాల కు దూరంగా ఉన్నారు. జనసేన పార్టీ ఇన్చార్జిగా కొన సాగిన కోట వినుత చంద్రబాబు ఎన్డీఏ ప్రభుత్వం సంవత్సరం కాలంలో జరిగిన ప్రతి కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రి. ఉప ముఖ్యమంత్రి. ఇన్చార్జి మంత్రులకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దందాలు అక్రమాలు, భూ కబ్జాలు. రాజీవ్నగర్లో తెలుగుదేశం దళారులు అక్ర మాలు. కరెంటు మీటర్లకు డబ్బులు వసూళ్లు. దేవ స్థానంలో షాపులు లీజులు. కార్ పార్కింగ్ టెండర్లు వ్యవహారం. లెటర్లు మీద లెటర్లు పంపడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు జనసేన పార్టీ బిజెపి పార్టీలకు సలహాలు సూచనలు ఇచ్చి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. తెలుగుదేశం పార్టీని అప్రతిష్ట పాలు చేస్తున్నారు. దీని ఫలితంగా శ్రీకాళహస్తి పట్టణంలో తెలుగుదేశం పార్టీలో నాలుగు గ్రూపులు. జనసేన పార్టీలో మూడు గ్రూపులు ప్రతినిత్యం వివాదాలకు ఆజ్యం పోస్తు న్నారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వ్యవహారం వలన వారి వారి దారులు వారు చూసు కుంటున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో సుపరిపాలన కార్యక్రమాలు కూడా వారి వారి వార్డులలో మొక్కుబడి కార్యక్రమాలు చేస్తున్నారు. దీనికి శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు వ్యవహార శైలి అని టీఅంగళ్ల దగ్గర చర్చించు కుంటున్నారు. కొంతమంది విచ్చలవిడిగా రేషన్ బియ్యం అక్రమ రవాణా. మట్కాలు. గుట్కాలు. గంజాయి. దారి దోపిడి కార్యక్రమాలు చేసి అధికార పార్టీ మీదకు తేస్తున్నారు. దీని ఫలితంగా శ్రీకాళహస్తి పట్టణంలో తెలుగుదేశం పార్టీ రోజుకు మసక బారుతున్నది. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వెంటనే స్పందించాల్సిన అవసరం కూడా ఉన్నది. శ్రీకాళ హస్తి పట్టణ అధ్యక్షులు ప్రజలకు అందుబాటులో లేకుం డా ఉంటున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కూటమి నాయకులే ఎన్డీఏ కూటమికి రోజుకు ఒక కొమ్మును నరుకుతూ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తున్నారనేది. జగమెరిగిన సత్యంగా ప్రజలు చర్చించు కుంటున్నారు. గతంలో వైసిపి పార్టీలో పనిచేసి ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో చేరిన కీలకమైన వ్యక్తులు ఎమ్మెల్యే వద్ద జరిగే ప్రతి విషయాన్ని వైసిపికి చేర వేస్తున్నట్లు సమాచారం. దీని ఫలితంగా ఒక పార్టీలో ఒకరు తలదూర్చడం. వ్యక్తిగత విషయాలు తెలుసుకోవడం. వారు రోజు ఎక్కడికి పోతున్నారు ఎవరిపై లెటర్లు పెడుతున్నారు తెలుసుకోవడం. వంటి కార్యక్రమాలు కూటమినేతలలో కలవరం రేపుతున్నాయి. జనసేన పార్టీ ఇంచార్జ్ డ్రైవర్ రాయుడు హత్య కేసులో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కొత్త అలజడి రేపింది. ఒకరి కార్యక్రమాలలో ఒకరు తలదూర్చడం. జోక్యం చేసు కోవడం. వంటి విషయాలు వలన ఈ హత్య జరిగిందని ఓటమి నేతలు చర్చించు కుంటున్నారు. దీని ఫలితంగా లోపల కత్తులు దూసుకోవడం జరుగుతున్నాయని నియో జకవర్గం ప్రజలు చర్చించుకుంటున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిపై జనసేన పార్టీ నాయకురాలు సుమారు 30 ఫిర్యాదులు చేసినట్లు స్పష్టంగా తెలుస్తున్నది. జనసేన పార్టీ నాయకు లు. కార్యకర్తలు మా జనసేన పార్టీ వాళ్ళని శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో కూటమి అధికారంలోకి వచ్చిందని బహిరంగగా చర్చించు కుంటున్నారు. జనసేన పార్టీకి పెత్తనం ఇవ్వ లేదని. గెలుపుకి కీలకంగా పని చేసాం ప్రస్తుతం పట్టించు కోవడంలేదని. నామినేటెడ్ పదవులలో వాటా రావడంలేదని. దేవస్థానంలో ఉద్యోగాలు. టెండర్లు. రోజువారి మామూలు రాలేదని వారు నిత్యం ఫిర్యాదులతో బిజీగా గడుపుతున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యలను జనసేన పార్టీ నాయకులు గ్రామాలు వారీగా సేకరించి చంద్రబాబు నాయుడు. నారా లోకేష్. పవన్ కళ్యాణ్. ఇన్చార్జి మంత్రులకు పంపడం జరిగింది. శ్రీనివాసులు అలియాస్ రాయుడు కోటా వినుత చంద్ర బాబు వ్యక్తిగత విషయాలు. వారి రోజువారి కార్యక్రమాలు జనసేన పార్టీలో వ్యతిరేక వర్గానికి. కూటమిలో కీలకమైన ప్రజాప్రతి నిధులకు చేరవేస్తున్నారు అని వాస్తవాలు తెలుసుకొని డ్రైవర్ నిలిపివేయడం జరిగింది. ఆ తర్వాత మరికొన్ని విషయాలు బయటకు రావడంతో డ్రైవర్ రాయుడుని పూర్తి విషయాలు రాబట్టు కోవాలని ప్రయ త్నాలు చేశారు. పలు దపాలు రాయుడు తప్పించు కోవా లని ప్రయత్నాలు చేసి ఒళ్లంతా రక్త గాయాలతో బయట పడటం జరిగింది. కాలు కూడా డ్యామేజ్ కావడం జరిగింది. మొత్తం మీద శ్రీకాళహస్తి జనసేన పార్టీ మాజీ ఇన్చార్జి కోట వినుత చంద్రబాబు డ్రైవర్ హత్య కేసు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో చర్చనీ యాంశంగా మారింది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషిచేసిన నాయకులను. కార్యకర్తలను ఒక తాటిపై తీసుకువచ్చే విధంగా తెలుగుదేశం పార్టీ అధినేత ప్రయత్నాలు ప్రారంభిస్తున్నట్లు తెలుస్తున్నది.

## ధన్వంతరి జయంతిని అధికారికంగా నిర్వహించాలి

### నాయి బ్రాహ్మణులకు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి

### సీఎం కు వినతిపత్రం సమర్పించిన రుద్రకోటి సదాశివం

**తిరుపతి క్రైమ్, మేజర్న్యూస్:** నాయి బ్రాహ్మణుల ఆరాధ్య దైవం ధన్వంతరి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేశారు.



తిరుపతి పర్యటనకు విచ్చేసిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శాలువతో సత్కరించి శనివారం రేణి గుంట విమానాశ్రయంలో రుద్రకోటి సదాశివం ఘనస్వాగతం పలికారు. రాష్ట్రంలో నాయిబ్రాహ్మణులు ఎదుర్కొం టున్న పలు సమస్యలను వినతి పత్రం రూపంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాలలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణుల వేతనం 25వేలకు పెంచడం పట్ల ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణుల సెలూన్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ పై సీఎంతో చర్చించినట్లు చెప్పారు. నాయి బ్రాహ్మణుల కులవృత్తిలోకి కార్పొరేట్ సంస్థలు ఇతర కులాలవాలు ప్రవేశించడంతో నాయి బ్రాహ్మణులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆయా కార్పొరేట్ సంస్థలపై తగు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. నాయి బ్రాహ్మణులను ఎవరైనా కులం పేరుతో దూషిస్తూ సామెతల పేరుతో అవమానపరిచిన నాయి బ్రాహ్మణుల మనోభావాలను దెబ్బతీస్తున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడంతో పాటు వారికి శిక్షలు పడేలా చూడాలన్నారు. నాయి బ్రాహ్మణులకు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గాలవారీగా నాయి బ్రాహ్మణులకు కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని కోరుతూ గతంలో ఇచ్చిన జీవోలు 13, 14 అమలు చేయాలని సీఎంకు విన్నవించామని చెప్పారు.

## అర్చకుల సమస్యలను చంద్రబాబు దృష్టికి

**రేణిగుంట, మేజర్న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానంలో పని చేస్తున్న పొరుగు సేవల అర్చకుల సమస్యలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసు కెళ్లిన తిరుపతి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి. శనివారం జిల్లా పర్యటన నిమిత్తం విచ్చే సిన ఆయనకు రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం అర్చకుల సమస్యలను అర్చకులు దృష్టికి తీసుకెళ్లి వారి చేత చేత వినతి పత్రం అందజేయించారు.



వినతి పత్రం స్వీకరించి సాను కూలంగా స్పందిస్తూ అర్చ కుల సమస్యలను పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అర్చకులు కృతజ్ఞతలు తెలియ జేశారు.

## లోకేష్ బాబు సమాధానం చెప్పు

### కూటమి ప్రభుత్వంపై మండిపడ్డ మాజీఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

### సంజీవయ్య చేతుల మీదుగా బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ పోస్టర్ని ఆవిష్కరణ

**ఓజిలి, మేజర్న్యూస్:** ప్రజలను మోసం చేయడం సీఎం నారా చంద్రబాబు నాయుడుకు వెన్నతో పెట్టిన విద్య అని విద్యాశాఖ మంత్రి నారాలోకేష్బాబు విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అభివృద్ధి, సంక్షేమం శూన్యమని ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడంతో పాటు, వ్యవస్థలన్నీ సర్వనాశనమయ్యాయని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య విమర్శించారు. ఓజిలిలో శనివారం మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి ఎంపీపీ గద్దం అరుణా రెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోను గుర్తుకుతెస్తు బాబు ఘూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ముఖ్య అతిథిగా పాల్గొని బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ పోస్టర్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మేనిఫెస్టోను అమలు చేయడంలో విఫల మయ్యారన్నా





రు. చంద్ర బాబు ఇచ్చిన ప్రతి హామీ ఒక మోసమ ని.. ప్రజల విశ్వాసాన్ని వాడుకుని అధికారంలోకి వచ్చాక దాగుడు మూతల రాజకీయాలు ఆడుతున్నార న్నారు. ప్రజలకు అబద్ధపు హామీలతో మోసం చేస్తున్న కుట్రను ఈ కార్యక్రమం ద్వారా బయటపెట్టాలన్నా రు. ప్రతి గ్రామంలోకి వెళ్లి చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీలను గుర్తుచేసే కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు నిజాలు వివరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత, మహిళలు, రైతులు మోసపోయిన తీరును తేటతెల్లం చేయాలన్నారు. ఎన్నికల సమయం చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా నెరవేర్చకపోవడంతో అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఖక్షమవు తోందని, దీనిని దృష్టిలో ఉంచుకుని హామీలతో ఎంతగా ప్రజలను వంచించాడో ప్రజల్లో ఎండగ ట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి, ఎంపీపీ గద్దం అరుణా రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, కుందాం సొసైటీ అధ్యక్షులు రాజారాం రెడ్డి ,షేక్. ఖాదర్ బాషా, వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయుడు,ఎంపీటీసీ రఘురాం రాజు, దిలీప్ కుమార్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు పాకనాటి ప్రవీణ్, వెంకటసుబ్బరాజు, దామోదర్ రాజు, సుబ్బానాయుడు, వేణు రెడ్డి, సురేష్ రెడ్డి, మధు రెడ్డి, వెంకటరమణ ( కె.వి) సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు, పెంచలయ్య, సురేందర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, పోలయ్య, గోపి, మహేంద్ర రెడ్డి, షేక్. హజమతుల్లా, కాకాణి రవి, రామూర్తి రాజు, సుకుమార్ రాజు, వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పులివర్తి నాని తల్లి లక్ష్మీభారతి అంతిమ సంస్కారాలు

### పాల్గొన్న చంద్రగిరి మండల టీడీపీ నాయకులు



**చంద్రగిరి, మేజర్న్యూస్:** చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని తల్లి పులివర్తి లక్ష్మీభారతి అంతిమసంస్కారాలలో పాల్గొన్న చంద్రగిరి మండలంకు చెందిన టిడిపి నాయకులు. శనివారం పులివర్తినాని స్వగ్రామమైన పులివర్తివారిపల్లె కు వెళ్లి పులివర్తి లక్ష్మీ భారతి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ అంతిమ సంస్కారాలకు నియోజకవర్గ స్థాయి నుంచే కాకుండా, ఉమ్మడి చిత్తూరు జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, పలువురు ఎమ్మెల్యేలు తరలివచ్చి, లక్ష్మీభారతి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పులివర్తి నానిని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## క్యాన్సర్ పై ఉచిత అవగాహన సదస్సు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాస్, ఎస్వీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్ రీసెర్చ్ టాటా ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఎస్ కే డి నగర్ లో నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ సమస్యలపై మహిళలకు ఉచితంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్టు డాక్టర్ వెంకయ్య బాబు పాల్గొని ఉచితంగా బీపీ, షుగర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. గ్రామీణ ప్రజలు ఎవరైనా ఇలాంటి సమస్యలపై ఇబ్బందులు పడుతుంటే టాటా ట్రస్టు ఉచితంగా వైద్య సేవలో అందిస్తుందని తెలియజేశారు. అలాగే తక్కువ ఫీజుతో అలిపిరి జూ పార్క్ రోడ్డులోని స్వీకార్ క్యాన్సర్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు చేత వైద్య సేవలు అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. అవగాహన సదస్సులో వందమందికి పైగా వైద్య సేవలు అందించామని, డా.విజయ కుమార్, డిస్ట్రిక్ ప్రోగ్రాం మేనేజర్ హేమంత్ కుమార్ తెలిపారు. 25 నుంచి 65 సంవత్సరాల వయసులోపు మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కుమారి, మెహతాజ్ స్టాఫ్ నర్స్, మహేంద్ర, రాస్ ఫీల్డ్ ఆఫీసర్ సత్యరావు జయరాణి సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రతతో స్వచ్ఛంద సాధ్యం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రతతోనే స్వచ్ఛాంధ్ర సాధ్యమవుతుందని, ప్రతి విద్యార్థి, ఉద్యోగి కళాశాల పరిసరాలతో పాటు తాము నివసించే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్వీయు వీసీ అప్పారావు పిలుపునిచ్చారు. ప్రతి మూడవ శనివారం నిర్వహించే "స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర" ను ఎస్వీయు వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్సిటీలోని సైన్స్, ఆర్ట్స్, కామర్స్ అండ్ మేనేజ్మెంట్, ఇంజనీరింగ్ కళాశాలల పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణకు పరిశుభ్రత ప్రధాన కారణమన్నారు. ఈ కార్యక్రమంలో డీన్లు ఆచార్య చంద్రాయుడు, ఎగ్జామినేషన్స్ డీన్ సురేంద్ర బాబు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్, అధ్యాపకులు ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే ధ్యేయం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని వీరపల్లి ఎంపీటీసీ కెలవాతి సుబ్రహ్మణ్యం అన్నారు. పంచాయతీ లో శనివారం స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో చెట్లు నాటి, పరిసర ప్రాంతాలలో శుభ్రం చేసారు. సుద్దగుండ్ల పల్లి మరియు వీరప్పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వీరప్పల్లి సర్పంచ్ పార్వతమ్మ వెంకటప్ప, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటరమణ, సచివాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పులివర్తి లక్ష్మీ భారతి భౌతిక కాయానికి నివాళులు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు పులివర్తి నాని మాతృమూర్తి పులివర్తి లక్ష్మీ భారతి భౌతికాయానికి ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మరియు జీడీ నెల్లూరు నియోజకవర్గ, జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, పెనుమూరు మండల ఉపాధ్యక్షులు రేణుక పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కత్తెరపల్లి గ్రామ పంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిఆకస్మికంగా పరిశీలించిన.ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, జీడీ నెల్లూరు నియోజకవర్గ, జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపి పరీక్షకు ప్రత్యేక గది లేదు. మందుల నిల్వకు స్థలం లేదు (ఫార్మసిస్ట్ G-IIలో 2 సంవత్సరాల నుండి రూ.1000/- ధరతో నిల్వ చేయడానికి వారు ఒక ప్రైవేట్ గదిని అద్దెకు తీసుకున్నారు). నిల్వ మరియు కార్యాలయ పని కోసం అదనపు గది అవసరం. కత్తెరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ సమావేశాల కోసం మీటింగ్ హాల్ అవసరం. చిత్తూరు జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ వారిని కలిసి, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత మన బాధ్యత



**వాకాడు మేజర్ న్యూస్ :** పరిసరాల శుభ్రతను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకుని ఆయా పరిసరాలను శుభ్రంగా ఉంచ ఎకోవాలని దుగ్గరాజ పట్నం మెరైన్ సీఐ బి వెంకటేశ్వర్రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం దుగ్గరాజపట్నంలో స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయన మెరైన్ పోలీస్టేషన్ సిబ్బందితో కలసి గ్రామంలో చెత్తని తొలగించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అలాగే వాకాడు, నెల్లిపూడి గ్రామ సచివాలయాల పరిసరాలలో ఉద్యోగులు సిబ్బంది పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రవ ంలో మెరైన్ ఎస్సైలు ఎ అంజిరెడ్డి, సౌమ్య, ఎఎస్సై నాగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ భవిష్యత్తు కోసం వ్యక్తులను సిద్ధం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంఇంజనీరింగ్ కళాశాలలో సద్రే ఫౌండేషన్ ,ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ – నాస్కాం భాగస్వామ్యంతో నిర్వహించిన డిజిటల్ స్కిల్లతాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100% నమోదు (ఎన్రోల్మెంట్) సాధించినందుకు మాకు అభినందనలు లభించడం ఎంతో గర్వకారణంగా ఉంది, ఇది మా విద్యార్థులు బృంద సభ్యుల అంకితభావానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అత్యవసరమైన డిజిటల్ నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుని, ఆన్లైన్ మాధ్యమ్యాల్ల మరియు నేరుగా తరగతుల మిశ్రమ పద్ధతిలో బోధనను అందించడం జరుగుతుంది అన్నారు.డిజిటల్ భవిష్యత్తు కోసం వ్యక్తులను సిద్ధం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా రూపొందించడంలో మద్దతిచ్చిన భాగస్వాములకు, పాల్గొన్న విద్యార్థులకు టీమ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా, మా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. సుధాకర్ బాబుకి, మెకానికల్ ఇంజనీరి శాఖాధిపతి కె. గణేశ్ కి జేఎన్టీయూఏ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్. కృష్ణయ్య అభినందన పత్రాలను అందజేశారు.



## నేతాజీ రోడ్‌లో సుపరిపాలనలో తొలి అడుగు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని నేతాజీ రోడ్డు మార్గంలో పలువురు టిడిపి నేతలు శనివారం సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి మాజీ ఎంపీటీసీ రాధయ్య,టౌన్ ప్రెసిడెంట్ షణ్ముగం,హాస్పటల్ కమిటీ మెంబర్స్ హేమభూషణ్ రెడ్డి,ధన,సీనియర్ నాయకులు ఎంఎం రవి,యువ నాయకులు సురేందర్ నాథ్ రెడ్డి, గుర్రప్ప నేతాజీ రోడ్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## రీసైక్లింగ్ వస్తువులను వినియోగించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఒకసారి వినియోగించిన ప్లాస్టిక్ వస్తువులు గొల్ల పరిసరాలు కలుషితం అవుతున్నాయని, దీని ద్వారా పర్యావరణానికి హాని కలుగుతుందని, పర్యావరణానికి హానిలేని రీసైక్లింగ్ చేయగల వస్తువులను వినియోగించాలని శ్రీపద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కళాశాలలో ప్రిన్సిపల్ అధ్యక్షతన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరిసరాలు శుభ్రపరిచారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలను ప్లాస్టిక్ రహిత ప్రాంగణంగా తయారు చేయాలని ఆకాంక్షించారు. సైకాలజీ విభాగాధిపతి డాక్టర్ భద్రమణి, వేడి వస్తువులను ప్లాస్టిక్ కవర్లలో వేయడం వలన కరిగి క్యాన్సర్ వంటి జబ్బులు రావటానికి అవకాశం ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ 1, 2 అధికారులు డా.కృష్ణవేణి, డాక్టర్ దివ్యవాణి మాట్లాడుతూ పర్యావరణానికి హానిలేని నూలు సంచుల వినియోగించి ప్లాస్టిక్ కవర్ల వాడుకలో తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.ఉమారాణి,డాక్టర్. విద్యుల్లత, డాక్టర్.సాయి కుమారి, డాక్టర్. సునీత, డాక్టర్.మల్లేశ్వరి, డాక్టర్. జయశ్రీ, డాక్టర్.వసుధ, డాక్టర్.శిరీష, డాక్టర్. భారతి, డాక్టర్.లక్ష్మి, జ్ఞాన ప్రసూన, సుధాకర్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## చారాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని పంచాయతీ కేంద్రం చారల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చారాల ఉన్నత పాఠశాలలో ర్యాలీ నిర్వహించారు. మొక్కలు నాటడం పాఠశాల ఆవరణము పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమం ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక, జీవశాస్త్ర ఉపాధ్యాయులు నారాయణ రూబీ రాణి, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేంద్ర బాబు , పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో మహారాష్ట్ర పార్లమెంటు సభ్యులు శ్రీకాంత్ సిండే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం మహారాష్ట్ర పార్లమెంట్ సభ్యులు మహారాష్ట్ర డిప్యూటీ సీఎం కుమారుడు శ్రీకాంత్ షిండే విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దర్శనం ఏర్పాట్లు చేసి దర్శనం అనంతరం కలంకారీ శాలువతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రేపు జూనియర్ సబ్ జూనియర్ స్టేట్ పారా అథెంటిక్ ఛాంపియన్ కార్యక్రమం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఈనెల 21న పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరవ జూనియర్, సబ్ జూనియర్ స్టేట్ పేరా అథెంటిక్ ఛాంపియన్ 2025 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు టి. మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం చిత్తూరు నగరం లోని మెకానికల్ గ్రౌండ్లో ఈనెల 21వ తేదీన ఉదయం 9 గంటలకు పారా స్పోర్ట్ అసోసియేషన్ ఆఫ్ చిత్తూరు ఆధ్వర్యంలో ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభవంతులు సంక్షేమ శాఖ అధికారి వినోద్, డి ఎస్ డి ఓ బాలాజీ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని విభిన్న ప్రతిబావంతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## దొంగతనం జరిగిన బంగారం లభ్యం



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** దొంగలించబడ్డ బంగారం లభ్యమై ఇందుకు కారణమైన మహిమగల ప్రసన్న ఆంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వ హించారు. ఆలయ వర్గాల కథ సం మేరకు... మదనపల్లి మండ లం దిగువ కృష్ణాపురం వలస పల్లి గంగాదేవికి చెందిన 15 గ్రాముల బంగారం తన ఇంట్లో దొంగలించబడ్డది, అదేవిధంగా సోమల మండలం బోనమందుకు చెందిన రామయ్య ఇంట్లో 22 గ్రాముల బంగారు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుని వెళ్లారు, దీంతో ఇరువురు సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండ కు వచ్చి అనుమానితులను ఈనెల 19న తీసుకువచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే అనుమానితుల్లో కొందరు స్వామి వారి మహిమను తెలుసుకొని బంగారాన్ని ఇరు కుటుంబాల కు చెందిన ఇళ్లలో పడేశారు. దీంతో స్వామివారి మహిమకు నిదర్శనంగా తెలుపుతూ భక్తులు శనివారం స్థానిక ఆలయానికి వచ్చి స్వామివారి ఎదుట ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి పెద్దల ఈశ్వరయ్య ఆధ్వర్యంలో వారి వారి బంగారాన్ని తీసుకున్నారు.

## డిఎంపురం సిఆర్‌సి కార్యదర్శిగా నరేష్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని డిఎం పురం పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిఆర్సి కార్యదర్శిగా నరేష్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి ఆర్ సి అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం పలికిన శంకర్ రెడ్డి



**సత్యవేడు, మేజర్ న్యూస్:** తిరుపతిలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతికి వచ్చిన నేపథ్యంలో సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి కలిశారు. శనివారం రేణిగుంట ఎయిర్పోర్ట్ లో చంద్రబాబు నాయుడుకు శంకర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్గా నియమితులైన శంకర్ రెడ్డి స్వల్ప కాలంలోనే నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రస్తుతం జిల్లాలోని మూడవ స్థానంలో నిలపడం పట్ల ముఖ్యమంత్రి శంకర్ రెడ్డిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని ఆయన సూచించినట్లు సమాచారం.

## విద్యుత్ అంతరాయంపై స్పందించిన టిడిపి నాయకులు



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** చౌడేపల్లి మండలం కాటిపేరి పంచాయతీ కేంద్రంలోని కాటిపేరి గ్రామం నందు విద్యుత్ అంతరాయం కలిగి శుక్రవారం రాత్రి మొత్తం విద్యుత్ సరఫరా ఆగిపోవడం జరిగింది. సమాచారం తెలుసుకున్న కాటిపేరి గ్రామ టిడిపి సీనియర్ నాయకులైన భాస్కర్ నాయుడు మరియు కుమార్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో లైన్మెన్ నాగార్జున చేత శనివారం మరమ్మతులు చేపట్టారు.

## తేలు కాటుతో వ్యక్తికి అస్వస్థత



**పుంగనూరు, మేజర్న్యూస్:** మండల పరిధిలోని వనమల దీన్ని పంచాయతీ ఓబిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీరాముడు రెడ్డి కుమారుడు వినాయక రెడ్డి(38) పొలం వద్ద పశువుల మేతకొస్తుండగా తేలు కుట్టడంతో తీవ్ర అస్వస్థత గురయ్యాడు గమనించిన కుటుంబ సభ్యులు పుంగనూరు ఏరియా హాస్పిటల్ కి తరలించారు.

## స్వచ్ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర దిశగా కడ అవగాహన కార్యక్రమం



**కుప్పం, మేజర్న్యూస్:** మండలలోని కంగుంది పంచాయతీ పరిధిలో స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు పాల్గొని పల్లె స్వచ్ఛత పై సందేశాన్ని ప్రజలకు వినిపించారు. విద్యార్థులు ఊరంతా ర్యాలీ నిర్వహించి, పారిశుద్ధ్యంపై నినాదాలు చేసి ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు హాజరై విద్యార్థులను అభినందించారు. స్వచ్ఛమైన సమాజ నిర్మాణం కోసం ఈ తరహా కార్యక్రమాలు గ్రామస్థాయిలో నిర్వహించడం అభినందనీయం అని వారు తెలిపారు.

## ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రజల ఆరోగ్యాన్ని హరింపజేసే ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం పై మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఒక్కోనెల ఒక్కో విధంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర పై కార్యక్రమాలునిర్వహించడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి మొక్కలు నాటడం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మానవహారం ద్వారా ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని ర్యాలీలు, ప్రతిజ్ఞలను చేపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు లు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు అభివందనం చేసినన ప్రభుత్వ విప్



**కార్వేటి నగరం మేజర్న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం తిరుపతి పర్యటనలో భాగంగా రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ వి.యం. థామస్ దేశం నాయకులు.

## దయనీయ స్థితిలో ఎస్ఈ ప్రవేశాలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పాలిటెక్నిక్, డిప్లొమో కోర్సులలో లేటరల్ ఎంటీ (ఎస్ఈ)తో నేరుగా ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలకు అభ్యర్థులు మొగ్గు చూపక దయనీయ స్థితిలో ఉంది. దీంతో జిల్లాలోని ఐదు ప్రభుత్వ, ఒక టీటీడీ మహిళా పాలిటెక్నిక్ కళాశాలల్లో భారీ స్థాయిలో సీట్లు మిగిలిపోయాయి. తిరుపతి ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల కేంద్రంగా ఎస్ఈ ప్రవేశాలకు శనివారం స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేశారు. దీంతో తిరుపతి ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎస్ఈ అడ్మిషన్లు కాస్త మెరుగా కన్పించినా మిగిలిన కళాశాలలో పరిస్థితి సింగిల్ డిజిట్లకే పరిమితమయ్యాయి. సత్యవేడు, పుత్తూరు, చంద్రగిరి, గూడూరు కళాశాలలో జీరో అడ్మిషన్లు జరిగినట్లు సమాచారం. ఒక్కో బ్రాంచికి సంబంధించి గరిష్టంగా 66 సీట్లు మిగిలి ఉన్నాయి. ఇందులో ఆరు సీట్లు ఇంటర్ వృత్తి విద్య చదివిన అభ్యర్థులకు, మరో ఆరు సీట్లు ఐటీఐ అభ్యర్థులకు కేటాయించినట్లు తెలుస్తోంది.

# భార్యను కిరాతకంగా చంపి ఉరి వేసుకుని భర్త ఆత్మహత్య

### - రోడ్డున పడ్డ ఇద్దరు పిల్లలు...
### - సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏఎస్పీ



**తిరుపతి క్రైమ్, మేజర్న్యూస్:** కట్టుకున్న భర్తే కాలయముడుగా మారి భార్యపై అనుమానంతో అతి కిరాతకంగా హత్య చేసి తను ఆత్మహత్య చేసుకున్న సంఘటన తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కోళ్ల ఫారం వద్ద శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... తిరుపతి రూరల్ మండలం పరిధిలోని మంగళం పరిధిలో రిక్షా కాలనీ పరిధిలో కాపురం ఉంటున్న భార్య ఉష, భర్తలో లోకేష్ మధ్య కొంతకాలంగా విభేదాలు తలెత్తాయి. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున అమర్ రాజా ఫ్యాక్టరీలో ఉద్యోగం నిమిత్తం ఉష (34) సంవత్సరాలు డ్యూటీకి వెళ్తుండగా కాపుగాసిన భర్త కత్తితో అతి కిరాతకంగా హత్య చేశాడు. ఈ సంఘటన స్థానికుల్లో తీవ్ర కలకలం సృష్టించింది. 15 సంవత్సరాల క్రితం వీరికి వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. కాపురం కొద్దికాలం సజావుగా సాగింది. లోకేష్ ఎటువంటి పనులు చేయకపోవడంతో పూట కడవడం కష్టంగా మారింది. లోకేష్ మద్యం తాగి వచ్చి ఇంట్లో భార్యతో ఘర్షణ పడుతుండేవాడు. భర్త వేధింపులు తాళలేక ఉష గత నెల 29వ తేదీన పుట్టింటికి వచ్చేసింది. దీంతో లోకేష్ మంరింత అనుమానం పెంచుకుని ఉషాను చంపేందుకు ఈ కుట్ర పన్నాడు. భర్త ప్రవర్తన సరిగా లేకపోవడంతో నాలుగు సంవత్సరాలుగా అమర్ రాజా ఫ్యాక్టరీలో ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తూ పిల్లల్ని చదివించుకుంటూ ఉండేది. గత కోర్టు లో భరణం కేసు ఉండడంతో కోర్టుకు వెళ్లి భార్య భర్తలు వెళ్లి వస్తూ ఉండేవారు. ఈనెల 24వ తేదీ తుది తీర్పు రానున్నదని లాయర్ల ద్వారా సమాచారం రావడంతో భార్యకు భరణం కట్టించాలని ఆలోచనలో పడ్డ భర్త లోకేశ్వర్ ఎలాగైనా భార్యను హత్య చేయాలని నిర్ణయించుకుని భార్య డ్యూటీ కి వెళ్తున్న సమయంలో తెల్లవారుజామున కత్తితో గొంతు కోసి హత్య చేయడం జరిగింది. ఆ తర్వాత తిరుమల నగర్ కి వెళ్లి ఇంటిలో భర్త లోకేశ్వర్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. తల్లిదండ్రులిద్దరూ మృతిచెందడంతో వారి ఇద్దరు పిల్లలు అనాథలు అయ్యారు. విషయం తెలుసుకున్న అదనపు ఎస్పి .రవి మనోహర్ ఆచారి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. భార్యను గొంతు కోసి హత్య చేసి ఆ తర్వాత భర్త లోకేశ్వర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన దురదృష్టకరమని ఏఎస్పీ తెలిపారు. హత్యకు గల కారణాలు కుటుంబ సభ్యులను విచారిస్తున్నామన్నారు. పోస్టుమార్టం నిమిత్తం భార్యా, భర్తల మృతదేహాలను ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. సీఐ సునీల్ కుమార్ నేతృత్వంలో ఎస్సై జగన్నాథరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వీక్ష ది స్కూల్ విద్యార్థులతో ఎనర్జీ సైంటిస్ట్ జర్మనీ సాయిరాం



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** స్థానిక బైరాగపట్టిడ ఆర్చ్ నందు వీక్ష ది స్కూల్ లో శనివారం విద్యార్థులు ఉద్దేశించి ఎనర్జీ,ఫాస్ట్ వేదిక్ శాటిలైట్,పాస్ట్ వేదిక్ రోబోటిక్ అనే అంశాలపై అవగాహన కార్యక్రమాన్న నిర్వహించారు. ప్రపంచంలోనే 48 దేశాలు తిరిగి ఎనర్జీ అంశాలపై ఆ దేశాలలో స్థల మహత్యం వంటి అంశాలను చక్కగా వివరిస్తూ మన దేశం చాలా గొప్ప దేశమని అందులోనీ వనరులను ఉపయోగించుకొని ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో క్రియ యోగ ట్రైనర్ శివాజీ మాట్లాడుతూ మనదేశంలోనీ భద్రాచల గడ్డ పైన పుట్టిన బాల రాముడి లాగా సాయిరాం గారు జర్మనీ దేశంలో 5 6 సబ్జక్ట్సులపై (పీహెచ్డీ ఇన్ ఎనర్జీ, ఫాస్ట్ వేదిక్ శాటిలైట్ ఫాస్ట్ వేదిక్ రోబోటిక్స్ )డాక్టరేట్లు అందుకొని ఇప్పుడు మన సంస్థకు రావడం చాలా సంతోషించివలిసిన విషయమని తెలిపారు. సంస్థ డైరెక్టర్ ఆర్కే విముల మాట్లాడుతూ విద్యార్థులు ఈరోజు పిల్లలే రేపు భావి భారత పౌరులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఆర్కే ఇన్స్టిట్యూషన్ సంస్థ చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ రోజులలో టెక్నాలజీతో పోటీపడే విధంగా విద్యావ్యవస్థ ఉండాలని టెక్నాలజీలో ముందంజలో ఉండేందుకు ఎనర్జీ అనే అంశంపై పిల్లలకు ఉపయోగపడుతుందని రోబోటేక్స్, ఫాస్ట్ వేదిక శాటిలైట్, వంటి అంశాలను చెక్క వివరించారని తెలిపారు. జర్మనీ దేశంలో ఉన్నత విద్య అభ్యసించిన సైంటిస్ట్ సాయిరాం గారిని సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేశారు.

## ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం



**తడ, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉన్నారు అందులో భాగంగా శనివారం తడలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ఎంపీడీవో శేఖర్ నాయక్, ఎంఈఓ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తడ బజారులో ర్యాలీ నిర్వహించి వీధి వీధిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం పై నినాదాలు ఇస్తూ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో శేఖర్ నాయక్ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకూడదని ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే నష్టాలు గురించి ప్రజలకు తెలియజేశారు. అంతేకాకుండా శుభ్రత పరిశుభ్రత గురించి నినాదాలు ఇస్తూ అవగాహన కలిగించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అందరి ఆరోగ్యం బాగుంటుంది అంటూ నినాదాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులచే మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైయస్ఆర్సీపీ ఓడిపోలేదు కానీ ఈవీఎంలు ఓడగొట్టాయి



**సత్యవేడు, మేజర్న్యూస్:** రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి జగనన్న పార్టీ ఓడిపోలేదు కానీ ఈవీఎంలు ఓడగొట్టాయి అని తిరుపతి జిల్లా సత్యవేడు వైయస్ఆర్సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ నూక తోటి రాజేష్ ఆరోపించారు. శనివారం స్థానిక బేరి శెట్టి కల్యాణ మండపంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు నూకతోటి రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరిగితే వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తుందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో కొన్ని అమలు జరిగిన మిగిలినవి ఇంతవరకు అమలుకు నోచుకోలేదు. అబద్ధాలతో ప్రజలను నమ్మించే దిట్ట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉందన్నారు. వైయస్ఆర్సీపీ నాయకులను కేసులో ఇరికించి ఎక్కడకక్కడే అరెస్టు చేస్తూ పోవడం ఆటవిక రాజ్యానికి నిదర్శనం అన్నారు. చంద్రబాబు తనయుడు మంత్రి నారా లోకేష్ పరిపాలన పక్కనపెట్టి రెడ్ బుక్కు అమలులో బిజీగా ఉన్నట్టు విమర్శించారు. అయితే తమకు ఎటువంటి రెడ్బుక్కు అవసరం లేదని వైఎస్ఆర్సిపి నాయకులను ఇబ్బందులు పెట్టే వారిని గుర్తించుకొని అధికారంలోకి రాగానే వారికి చుక్కలు చూపించడం ఖాయమని ఆయన హెచ్చరించారు. వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అధికారం లేనంత మాత్రాన పార్టీ శ్రేణులు అధైర్య పడొద్దు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వారానికి రెండు రోజులు తాను అందుబాటులో ఉంటానని, సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమానికి సురుటుపల్లి ఆలయ మాజీ చైర్మన్ బాలాజీ రెడ్డి, బెల్ట్ రమేష్, మస్తానమ్మ, గోవిందస్వామి, గురుప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్కు వినతి



**కార్వేటినగరం మేజర్న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కుఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోం సీఈసీ, బైపిసి విద్యనభ్యసిస్తున్న మొదటి సంవత్సరం విద్యార్థినులు 28 మందికి యూనిఫాం రెండు రోజుల్లో మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కత్తెరపల్లిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి హాలు కేటాయింపుకు హామీ. పాలసముద్రం మండలంలో వన దుర్గాపురం, గుట్ట మీద ఇండ్లు గ్రామానికి ఆర్ఓ వాటర్ ప్లాంట్ మంజూరుకు హామీ.

# చంద్రబాబుకు వీడ్కోలు పలికిన టీడీపీ నేతలు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి పర్యటన అనంతరం తిరుగు ప్రయాణంలో రేణిగుంట విమానాశ్రయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం రాత్రి ఘనంగా వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం రేణిగుంట విమానాశ్రయం నుంచి గన్నవరం ఎయిర్పోర్ట్‌కు ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళ్లారు. రేణిగుంట విమానాశ్రయంలో వీడ్కోలు పలికిన వారిలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్‌సి.మునికృష్ణ, రాష్ట్ర నాయకులు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, బుల్లెట్ రమణ, జేబీ శ్రీనివాస్, హేమంభరధర రావు, టిడిపి నగర్ ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్‌యాదవ్, కార్పొరేటర్ నరసింహాచారి, డాలర్స్ దివాకర్ రెడ్డి పార్టీ నాయకులు ఉన్నారు.







# ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి : కలెక్టర్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం చిత్తూరుకలెక్టరేట్ ఆవరణలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలనపై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు ప్లాస్టిక్‌ను నిర్మూలించడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రధానంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను వాడడం ఆపి జూట్ బ్యాగులను వినియోగించాలన్నారు. ప్రతి ఒక్కరూ షాపింగ్‌కు వెళ్ళినప్పుడు ప్లాస్టిక్ కవర్ల బదులు జూట్‌బ్యాగ్‌లను వాడాలన్నారు. తోపుడు బండ్ల వ్యాపారులు మొదలు పెద్దపెద్ద షాపులు, సూపర్ మార్కెట్లు మొదలైన వ్యాపారులు ప్లాస్టిక్‌కు బదులు జూట్ బ్యాగులు, క్లోత్ బ్యాగులను వినియోగదారులకు ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన - జూట్ బ్యాగులు, స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ప్లాస్టిక్ నిర్మూలన - జూట్ బ్యాగుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతకు ముందు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలనపై నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కలెక్టరేట్లోని అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంచి పుస్తకం జీవితాన్ని మార్చగలదు

## అపోలో యూనివర్సిటీ వీసీ డా. హెచ్. వినోద్ భట్

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** మంచి పుస్తకం జీవితం అంటే ఏమిటో చెప్తుంది, పఠన అలవాటు భావ ప్రకటనను, స్వంత అభిప్రాయాల వ్యక్తీకరణను పెంచుతుంది," అని అపోలో యూనివర్సిటీ వైస్-చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ అన్నారు. అపోలో యూనివర్సిటీలోని డా. ప్రతాప్ సి రెడ్డి నాలెడ్జ్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన రీడర్స్ క్లబ్ సమావేశంలో ఆయన పాల్గొని విద్యార్థులతో తిలోస్ ట్రూప్స్ పుస్తకంపై చర్చించారు. విద్యార్థులు ఈ పుస్తకం పఠనానంతరం తమ అనుభూతులు, అభిప్రాయాలను పంచుకున్నారు. కథా నేపథ్యం, పాత్రల ప్రేరణ, సామాజిక బాధ్యత వంటి అంశాలపై పుస్తకం అందించే సందేశాన్ని విశ్లేషించారు. వైస్ ఛాన్సలర్ వినోద్ భట్ మాట్లాడుతూ "పాఠ్య పుస్తకాలు ఉద్యోగాల సాధనకు సహాయపడుతాయి, కానీ మంచి పుస్తకాలు జీవన విలువలను నేర్పుతాయి. యువత సమయాన్ని వృథా చేయకుండా మంచి పుస్తకాల పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీడర్స్ క్లబ్ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డా.బి.నాగేశ్వర రావు, స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు ఇ.జన్యశ్రీ, సి.మౌనిక, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# ఆడికృత్తికకు సర్వం సిద్ధం... దేదీప్యమాన్యంగా విజ్ఞానగిరి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయం అనుబంధంగా పట్టణం నడిబొడ్డున విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. విజ్ఞానగిరిపై స్వామివారి ఆలయంతో పాటు కిందనే ఉన్న వినాయక స్వామి ఆలయం విద్యుత్ దీపాలతో దేదీప్యమాన్యంగా అలరారుతున్నాయి. ఆడి కృత్తికను పురస్కరించుకొని కావడి తీసుకొని వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్న నేపథ్యంలో విజ్ఞానగిరికి దక్షిణం వైపు ఉన్న మెట్లుమీదుగా ఆలయంలోకి ప్రవేశించేలా చర్యలు చేపట్టారు. ఆలయం లోకి భక్తులు మూకుమ్మడిగా ప్రవేశించకుండా అవసరమైన మేరకు క్యూలైన్లను ఏర్పాటు చేశారు. తలనీలాలు సమర్పించే భక్తుల కోసం నారద పుష్కరిణివద్ద చలువ పందిళ్ళు, స్నానాలు ఆచరించేందుకు వీలుగా అవసరమైన కొళాయిలు అమర్చారు. కావడులతో వచ్చే భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండడంతో పోలీస్ శాఖ అందుకు అనుగుణంగా ట్రాఫిక్ మళ్లింపుకు చర్యలు చేపట్టింది. రాత్రి నారద పుష్కరిణిలో స్వామివారి తెప్పోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో నారద పుష్కరిణిని సుందరంగా అలంకరించారు.





విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# సీఎం పర్యటన దృశ్యమాలిక




























తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఆలయ పరిసరాలను శుభ్రం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. అనంతరం వారితో కాసేపు ముచ్చటించిన సీఎం చంద్రబాబు.

## ఎస్వీజేసిలో ఘనంగా స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం స్థానిక శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ సి. ప్రకాష్ బాబు కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల కృషి అమోఘమని,క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమానికి అదనంగా కొంత సమయాన్నికేటాయించి శ్రమదానంతో కళాశాలలో పచ్చదనాన్ని మెరుగు పరుస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, కోలా కృష్ణ కిషోర్, అధ్యాపకులు,పి.ప్రియవర్ధన బాబు,వార్డెన్,సి.శ్రీనివాసులు నాయుడు,డిప్యూటీ వార్డెన్,కె. సోమశేఖర్, డా:సి.ఎల్.చెన్నా రెడ్డి,డా: సి.వాసుదేవులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## క్లాత్ బ్యాగుల పంపిణీ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం నారపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్, ఒకటవ పట్టణ సీఐ మహేశ్వర క్లాత్ బ్యాగుల పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. నగర పాలక సంస్థ కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు అన్ని వార్డుల పరిధిలో కళాశాలలు, ఇతర జన సమర్థ ప్రాంతాల్లో సుమారు 10వేల క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు.



## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర అందరిఆశయం కావాలి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కేవలం విద్యావ్యవస్థ కాకుండా సమాజంలో అందరి ఆశయం కావాలనీ అప్పుడే అది సాధ్యమని డీ.ఎం.పురం హెచ్.ఎం నాదముని రెడ్డి పేర్కొన్నారు.శనివారం మండలంలోని అన్ని పాఠశాలలో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో డీ.ఎం.పురం ఉన్నతపాఠశాల విద్యార్థులు పాఠశాల మరియు కమ్యూనిటీ ఆరోగ్యకేంద్రం ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలు,చేతాచెదారాలను తొలగించారు. స్వచ్ఛమైన వాతావరణం ఆరోగ్యవంత మైన సమాజానికి మూలమని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేసి వాళ్ళని భాగస్వాములను చేయాలని హెచ్.ఎం పిలుపునిచ్చారు.విద్యార్థులు ప్లాస్టిక్ రహిత పాఠశాలకోసం ప్రతిజ్ఞ చేసారు.విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణంధ్ర అంటూ ర్యాలీ చేశారు.కార్యక్రమం ఎంపీడీవో చంద్రమౌళి, ఇన్చార్జ్ ఎంపీడీవో మధుసూదన్ పంచాయతీ ఈవో నాగరత్నమ్మ, సచివాలయ సిబ్బంది పారిశుధ్య కార్మికులు ఉపాధ్యాయులు సరస్వతి,మాలతి, కలైవాణి,సుమతి, డిల్లీ బాబు,బొజ్జా రాము,వ్యాయామ సంచాలకులు కిషోర్ కుమార్,రాములు,రంజిత్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా యువ నాయకుడు దిలీప్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**ఓజిలి,మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి యువ నాయకుడు అరణి. దిలీప్ రెడ్డి 42 పుట్టినరోజు వేడుకలు శనివారం ఓజిలి లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొని దిలీప్ కుమార్ రెడ్డికు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి, ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షేక్.ఖాదర్ బాషా పాటు పలువురు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి యువ నాయకుని దిలీప్ కుమార్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అందరికీ అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజా సేవలో మమేకమవుతూ కురుగొండ గ్రామ ప్రజలకు చేతోడు వాదోడుగా ఉంటున్న వైఎస్సార్సీపీ యువ నాయకుడు దిలీప్ కుమార్ రెడ్డి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి మంచి పేరు తెచ్చుకోవాలని కొనియాడారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి, ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, కుందాం సొసైటీ అధ్యక్షులు రాజారాం రెడ్డి ,షేక్. ఖాదర్ బాషా, వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయుడు,ఎంపిటీసీ రఘురాం రాజు, దిలీప్ కుమార్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు పాకనాటి ప్రవీణ్, వెంకటసుబ్బరాజు, దామోదర్ రాజు, సుబ్బానాయుడు, వేణు రెడ్డి, సురేష్ రెడ్డి, మధు రెడ్డి, వెంకటరమణ ( కె.వి ) సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు, పెంచలయ్య, సురేందర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, పోలయ్య, గోపి, మహేంద్ర రెడ్డి, షేక్. హజమతుల్లా, కాకాణి రవి, రాంమూర్తి రాజు , సుకుమార్ రాజు, వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## ఉర్దూ పాఠశాల నిర్మాణానికి సిద్ధమవుతున్న స్థలం

**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం పట్టణం మోడ్రన్ కాలనీలో ఉర్దూ పాఠశాల నిర్మాణ స్థలాన్ని స్థానిక టిడిపి నాయకులు శనివారం శుభ్రపరిచారు. ఈ సందర్భంగా 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, స్థానిక యూనిట్ ఇన్చార్జ్ నభి మాట్లాడుతూ మోడ్రన్ కాలనీ పరిధిలో ఉర్దూ పాఠశాల మంజూరు పై హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ముస్లింలు ఎక్కువగా ఉన్న కారణంగా ఉర్దూ పాఠశాల ఆవశ్యకతను నాయకుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల నిర్మాణానికి అనుమతులు ఇస్తూ, భవన నిర్మాణానికి 58 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఉర్దూ పాఠశాల మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పాఠశాల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం కు, ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు పార్టీ అధ్యక్షులు అల్లాబకాష్, బూత్ కన్వీనర్ గని, కో కన్వీనియర్ అంజద్, కార్యనిర్వాహక కార్యదర్శి ఫారుక్, కె ఎస్ ఎస్ సమీర్, 12వ వార్డు పార్టీ అధ్యక్షులు ఇర్ఫాన్, కార్యనిర్వాహక కార్యదర్శి ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.



## శాంతిపురం లో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**శాంతిపురం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ను ఎంపీడీవో కుమార్ తాసిల్దార్ శివయ్య మండల సచివాలయం ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో యు ఓ ఆర్ డి రవి ఏపీవో చిన్న రెడ్డమ్మ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు రాళ్ళబుదుగురు లో గ్రామపంచాయతీ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.రాళ్ళబూదుగూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి బస్టాండ్ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులు ప్లకార్డులు చేత పట్టి నినాదాలు చేశారు. ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు గ్రామం లోని దుకాణదారులు రీ యూస్డ్ ప్లాస్టిక్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే వై శివ శంకరయ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ఉపాధ్యాయ బృందం, తెలుగుదేశం పార్టీ కో క్లస్టర్ ఇంచార్జ వాజిత్, యూనిట్ ఇంచార్జ్ ఆర్ఎస్ మనీ, టిడిపి పార్టీ ప్రెసిడెంట్ జయరాజు, నాయకులు బసవరాజు, కుమార్, ఎం ఆర్ నారాయణ, మురళి, గోపినాథ్,సురేష్ మరియు టిడిపి పలువురు నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి సంక్షేమ కోటమి ప్రభుత్వ ధ్యేయం



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** అభివృద్ధి సంక్షేమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగల్రావ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి అన్నారు. కార్వేటి నగరం మండలం పాదిరి కుప్పం, అల్లూరు అన్నూరు పంచాయతీలలో సుపరిపాలనలో తొలి అడుగులి కార్యక్రమంలో భాగంగా మన గంగాధర నెల్లూరు నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ వి. ఎం. థామస్ మన ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి మన ప్రభుత్వం ఇచ్చిన పథకాల గురించి ప్రజలకు తెలియపరచి కరపత్రాల ద్వారా తెలియపరచు కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి సోదరులు వి.రాజా, క్లస్టర్ ఇంచార్జ మరియు మండల ప్రధాన కార్యదర్శి ఎం. రాజేంద్రరెడ్డి, రాష్ట్ర రైతు కార్యదర్శి ఎం. జనార్ధన రాజు,క్లస్టర్ ఇంచార్జ్ మరియు జిల్లా రైతు అధ్యక్షులు ఎన్. నాగేశ్వర రాజు, కృష్ణాపురం డ్యాం చైర్మన్ అన్నామలై, వి. రాంబాబు రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, యోనా, పాదిరి కుప్పం దామోదరం, మనోవ, కరుణాకర్, యూనిట్ ఇంచార్జ్ బీగాల రమేష్, కుమ్మరదాము, మండల పార్టీ ఉపాధ్యక్షులు సోమశేఖర్, శేషాద్రి, గంగయ్య, జగన్నాథం, హేమంత్ రెడ్డి, గణేష్ రాజు, మండల డేటా అబ్జర్వర్ కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళను కించపరచడం దేశ సంస్కృతిని కించపరచడమే

**నగరి మేజర్ న్యూస్ :** నగరి బస్టాండ్ వైయస్సార్ విగ్రహం వద్ద క్యాండిల్ తో నిరశన వ్యక్తంచేసిన మహిళలు' రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌కు వినతిపత్రం మహిళను కించపరచడం దేశ సంస్కృతిని కించపరచడమే అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా నేతలు తెలిపారు. నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ మాజీ మంత్రి ఆర్కేరోజానుద్దేశించి చేసిన నీచపు వాఖ్యలను ఖండిస్తూ వారు శనివారం మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రి ఆర్కె రోజాపై టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయమన్నారు. దుష్ట సంస్కృతికి ఈ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయన్నారు. మహిళను గౌరవించడం అన్నది భారత దేశ సంస్కృతి అన్నారు. అలాంటిది రెండు సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి మంత్రిగా, పేరు ప్రఖ్యాతులు గాంచిన ఒక నటిగా ఉన్న ఆర్కే రోజా లాంటి మహిళకే గౌరవం లేకుంటే ఇక సాధారణ మహిళల పరిస్థితి ఏంటన్నారు. ఒక గౌరవ ప్రదమన స్థానంలో ఉన్న వ్యక్తి మాటలు కూడా అంతే గౌరవ ప్రదంగా ఉండాలన్నారు. పదేళ్లుగా నగరికి ఆమె ఎమ్మెల్యేగా ఉన్నారని ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, ఎందరో గర్భిణీ స్త్రీలకు అన్నంపెట్టి ఆదుకున్నారన్నారు. అలాంటి ఒక మహిళను కించపరచి మాట్లాడటం యావత్ మహిళా లోకాన్ని కించపరచి నట్లే అన్నారు. ఇది సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే చర్య అన్నారు. ఎమ్మెల్యేపై ఆమె ఇచ్చిన ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. లేకుంటే నిరసనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షులు అముద, మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, కౌన్సిలర్లు చినపాప, సాయిసంధ్యారాణి, రూరల్ మండల మహిళా అధ్యక్షురాలు మాబూనిషా, మున్సిపల్ మహిళా కార్యదర్శి తేన్‌మొళి, మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, పట్టణ పార్టీ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, రూరల్ పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, నేతవిభాగం అధ్యక్షులు బాలకృష్ణ, కన్నాయిరం, వైస్‌చైర్మన్ బాలన్, వైస్ ఎంపీపీ కన్నియప్ప, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ కమిటీల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## పట్టణంలో ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పురపాలక సంఘం పరిధిలో ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని పట్టణ నాయకులు కోరారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతి మూడవ శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈ వారం ప్లాస్టిక్ కాలుష్యం అంతం చేయాలని రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బిల్లు చెంచు రామయ్య జిల్లా మానిటరింగ్ అట్రాసిటీ నెంబరు వెంకటేశ్వర రావు పట్టణ ఉపాధ్యక్షులు మస్తాన్ నాయుడు మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ రహీం ఇతర నాయకులు పారిశుద్ధ్య కార్మికులు హాజరవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వస్తువులను వ్యర్థాలను గురించి వాటిని ఎలా నివారించాలి వాటి వల్ల నష్టాలను గురించి విపులంగా వివరించి మాట్లాడటం జరిగినది.

## కార్మికులు డిమాండ్లు పరిష్కారం అయ్యేంత వరకు తగ్గేదేలే

**గూడూరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికులు సమస్యలుపై కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటి యు ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె శిబిరం లో నాయకులు పేర్కొన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికులు తమ సమస్యల పరిష్కారం కొరకు సమ్మె లోనికి వెళ్లి



ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాలకవర్గాలు చేస్తున్న ప్రయత్నాలను ఎదుర్కొని కార్మికులు పట్టుదలతో పోరాటాలు కొనసాగిస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చి ఏడాది దాటి పోయిందని, గడచిన ఏడాది కాలంలో సమస్యల పట్ల ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఇంజనీరింగ్,పారిశుధ్య కార్మికుల వారి డిమాండ్లకు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దారా. కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు జోగి శివకుమార్, భూలోకం మురళి, బి.రమేష్, గూడూరు మని, చంగనపల్లి. మహేష్, కె. నారాయణమ్మ, డి.మణెమ్మ, గుర్రం.రమణయ్య, పామంజి మణి, బి.వి.రమణయ్య, ఓ. వరలక్ష్మి,ఎస్ కామేశ్వరరావు, సి.హెచ్. సుబ్బారావు, ఎస్.కె. నయీమ్,కె. పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు టైల్స్

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని తూర్పు వీధిలోని సరస్వతి శిశు మందిరం అదనపు గదులకు రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్లోరింగ్ టైల్స్ ను అందజేశారు. శనివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ వెస్ట్ క్లబ్ ద్వారా గూడూరు పట్టణం, పరిసర ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,పేద విద్యార్థులకు తక్కువ ఫీజుతో విలువలతో కూడిన విద్యను అందిస్తున్న సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు సాయం అందించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. నూతనంగా రోటరీ వెస్ట్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టిన విజయ భాస్కర్ రెడ్డిని, రాఘవరెడ్డిని, ఆడిటర్ శ్రీకంటి రామ్మోహనరావు, పాఠశాల అధ్యక్షులు మురళి రెడ్డి లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్స్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, వాసు గౌడ్, రొటేరియన్స్ సేగు శ్రీనివాసులు, బండి ధనుంజయ రెడ్డి, నెలబల్లి సిద్దారెడ్డి సనత్ కుమార్ రెడ్డి, నాసిన నాగులు, చోడవరం గిరిబాబు, బొమ్మిడి శ్రీనివాసులు, డివి సుబ్రహ్మణ్యం, మూలి హరినాథ్ రెడ్డి, లక్ష్మీనారాయణ, కె.శ్రీనివాసరావు, పి.హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## డి ఈ ఈ సెట్ కౌన్సిలింగ్ కు 18 మంది హాజరు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** డి ఈ ఈ సెట్ కౌన్సిలింగ్ కు 18 మంది హాజరైనట్లు డి ఈ ఓ వరలక్ష్మి తెలిపారు. స్థానిక డైట్లో డీ ఈ ఈ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించి అర్హత సాధించిన అభ్యర్థులు అసలు ధ్రువీకరణ పత్రాలను శనివారం పరిశీలించారు. ఎంపికైన వారు ఆయా కళాశాలలో చేరడానికి అలాట్మెంట్ పత్రాలను అందజేస్తామని కార్వేటినగరం ప్రభుత్వ డైట్ 11, ప్రైవేట్ డైట్ 7 అనుమతి పత్రాలను ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ దామోదర్ రావు, అధ్యాపకులు నాగరాజు నాయక్ దశరథుడు మునికృష్ణ సూపరెండెంట్ కృపావతి శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ ధన్వంతరి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి...

### సీఎం కు వినతిపత్రం సమర్పించిన రుద్రకోటి సదాశివం...

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్ :** నాయీబ్రాహ్మణుల ఆరాధ్య దైవం శ్రీ ధన్వంతరి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు విజ్ఞప్తి చేశారు. తిరుపతి పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు శాలువ తో సత్కరించి శనివారం రేణిగుంట విమానాశ్రయంలో రుద్రకోటి సదాశివం ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వినతి పత్రం రూపంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాలలో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల వేతనం 25వేలకు పెంచడం పట్ల ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని నాయీ బ్రాహ్మణుల సెలూన్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ పై సీఎంతో చర్చించినట్లు చెప్పారు. నాయి బ్రాహ్మణుల కులవృత్తిలోకి కార్పొరేట్ సంస్థలు ఇతర కులాలవాలు ప్రవేశించడంతో నాయీ బ్రాహ్మణులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆయా కార్పొరేట్ సంస్థలపై తగు చర్యలు తీసుకోవాలని కోరమన్నారు. నాయి బ్రాహ్మణులను ఎవరైనా కులం పేరుతో దూషిస్తూ సామెతల పేరుతో అవమానపరిచిన నాయీ బ్రాహ్మణుల మనోభావాలను దెబ్బతీస్తున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడంతో పాటు వారికి శిక్షలు పడేలా చూడాలన్నారు. నాయీ బ్రాహ్మణులకు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గాలవారీగా నాయీ బ్రాహ్మణులకు కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని కోరుతూ గతంలో ఇచ్చిన జీవోలు 13, 14 అమలు చేయాలని సీఎంకు విన్నవించామని చెప్పారు.

# సెల్ఫ్ ఆన్లైన్ కోర్సులు తక్షణమే రద్దు చేయాలి

**- 22న ఎస్వీయూ పరిపాలన భవనాన్ని ముట్టడిస్తాం : ఎస్ఎఫ్ఐ**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూలో పీజీ విద్యార్థులపై అధికారులు బలవంతంగా రుద్దుతున్న సెల్ఫ్ ఆన్లైన్ కోర్సులను తక్షణమే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వర్సిటీలోని ప్రకాశం భవనం ఎదుట ఆన్లైన్ కోర్సులను ఎత్తివేయాలని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కో - కన్వీనర్ అశోక్ కుమార్, కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ సెల్ఫ్ కోర్సుల ముసుగులో కేంద్ర ప్రభుత్వం, వర్సిటీ అధికారులు విద్యార్థులపై అధిక భారాన్ని మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకడమిక్ విద్యను తరగతులలో బోధించడాన్ని పక్కన పెట్టి ఆన్లైన్ బోధన పేరుతో విద్యను వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతి సెమిస్టర్ కు ఒక్కొక్క విద్యార్థి దగ్గర ఒక్కో కోర్సుకి రూ.1000 నుంచి రూ.4000లు బలవంతంగా వసూలు చేయడం దారుణమన్నారు. అధ్యాపకులు ఆన్లైన్ కోర్సులు అనవసరమని మొత్తుకుంటున్నా వర్సిటీ ఉన్నతాధికారులు మాత్రం ధనార్జనే లక్ష్యంగా రాష్ట్రంలో మిగతా యూనివర్సిటీల్లో ఎక్కడా లేని విధంగా ఎస్వీయూలో కొనసాగించడం ఏమిటని ప్రశ్నించారు. పీజీ పూర్తి కావాలంటే ఆన్లైన్లో నాలుగు కోర్సులు తప్పనిసరిగా పూర్తి చేయాలని నిబంధన విధించడం దారుణమని వాపోయారు. వర్సిటీలో నూతన విద్యా విధానాలు అమలు చేసేముందు విద్యార్థులు, విద్యార్థి సంఘాల అభిప్రాయాలు తెలుసుకోకుండా నియంతృత్వ ధోరణి పాటించడం ఏమాత్రం సరికాదని హితవు పలికారు. ఆన్లైన్ కోర్సులను తక్షణం రద్దు చేయాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘాలతో ఈనెల 22న వర్సిటీ పరిపాలనా భవనాన్ని ముట్టడించి, వర్సిటీ బంద్ కు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్, మల్లి కార్జున, చక్రి, అనిల్, విద్యార్థులు పాల్గొన్నారు.



## పోస్టర్ ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలోని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీసీ హాస్టల్ విద్యార్థుల ఆకలి కేకలు పోరాటానికి మద్దతుగా మాజీ ఐఏఎస్ విజయ్ కుమార్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం చేస్తున్న పోరాటానికి సంపూర్ణం మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలియజేశారు. బీసీ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు రోజుకు 150, కాస్మోటిక్ చార్జీలు 500 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. బీసీ హాస్టల్ కు శాశ్వత భవనాలు, బిసి హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం తీసుకున్న నిర్ణయంలో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ భాగస్వామ్యంతో విద్యార్థులకు అండగా పోరాటం చేస్తామని చెప్పారు. పోస్టర్ల ఆవిష్కరణలో ఓబిసి విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఉప్పర నాగేశ్వరరావు, రాయలసీమ అధ్యక్షులు విజయ ఉత్తరాది, చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఓ వెంకట్ యాదవ్, శ్రీవెంకటేశ్వర పశువైద్య విశ్వ విద్యాలయ అధ్యక్షులు డాన్ ఏజ్రా, యూనివర్సిటీ విద్యా సంఘం నాయకులు శివాజీ నాయక్ ఉన్నారు.

## రోజా పై,నగరి ఎమ్మెల్యే గాలి భాను చేసిన అసభ్య, అనుచిత వ్యాఖ్యలు తీవ్ర నిరాశను కలిగిస్తున్నాయి

**నగరి, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గం విజయపురం మండలం మాజీ మంత్రి, సినీ నటిగా ప్రజలకు ఎంతో దగ్గరగా ఉన్న మహిళా నాయకురాలు ఆర్.కె. రోజా పై, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ చేసిన అసభ్య, అనుచిత వ్యాఖ్యలు తీవ్ర నిరాశను కలిగిస్తున్నాయి. ఒక ప్రజా ప్రతినిధిగా గౌరవంగా ప్రవర్తించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఇటువంటి వ్యక్తిగత దూషణలు, భాషా అశిస్తి, ముఖ్యంగా మహిళలపై చేయబడటం విచారకరం. ఇది కేవలం ఒక వ్యక్తిపై వ్యాఖ్యలు చేయడం మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలకు, మహిళల గౌరవానికి గాయపడే చర్యగా మేము భావిస్తున్నాము. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ, విజయపురం మండల వైఎస్సార్సీపీ శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు శివరాజు నాయకత్వంలో ప్రెస్ మీట్ నిర్వహించబడింది.ఈ సమావేశంలో పాల్గొన్నవారు:పార్టీ మండల అధ్యక్షులు పలు గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లువార్డు సభ్యులు, పార్టీ కార్యదర్శులు వైఎస్సార్సీపీ కార్యకర్తలు, ప్రముఖ నాయకులుమరియు స్థానిక గ్రామాల నుంచి విచ్చేసిన పార్టీ మద్దతుదారులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ:ఒక ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై స్పందించడం మేము ఆశిస్తాం, కానీ మహిళలపై అసభ్యంగా మాట్లాడటం అత్యంత దిగజారిన రాజకీయ పద్ధతి. రాజకీయంగా విభేదాలు ఉండవచ్చు, కానీ మహిళలను లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగతంగా దూషించడాన్ని ఏమాత్రం సహించలేము. అని స్పష్టం చేశారు. పార్టీ పరిరక్షణలో భాగంగా, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి నాయకునికి, కార్యకర్తకు,పార్టీ పట్ల చూపిన నిబద్ధతకు, మద్దతుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.ఇలాంటి సందర్భాల్లో మనం అందరం ఏకతాటిపై ఉండటం,పార్టీ పట్ల నమ్మకాన్ని ప్రజలకు చూపించడం ఎంతో అవసరం.వైఎస్సార్సీపీ ప్రజల హక్కుల కోసం, మహిళల గౌరవం కోసం,నిరంతరంగా పోరాటం చేస్తూనే ఉంటుంది.



# మోడల్ స్కూల్స్ అప్‌గ్రెడేషన్ నిర్మాణ పనులు వేగవంతం కావాలి

**పనుల పురోగతిని సమగ్ర శిక్ష ఏ పి సి సమక్షించాలి**

**మోడల్ స్కూల్స్ నిర్మాణాలకు నాణ్యమైన మెటీరియల్స్ వాడాలి.. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో పరిధి లో 35 మోడల్ స్కూల్స్ నిర్మాణ పనులు ప్రారంభించి 100 రోజులలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ ఆదేశించారు. శనివారం, కలెక్టరేట్లోని తన ఛాంబర్ నందు కుప్పం నియోజకవర్గానికి కి మంజూరైన మోడల్ స్కూల్స్ నిర్మాణ పనుల పురోగతిపై సమగ్ర శిక్ష ఏపీసి, స్పెషల్ ఆఫీసర్లు మరియు ఎంఈఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం పరిధిలోని 35 ప్రాథమిక పాఠశాలలను మోడల్ స్కూల్స్ గా అప్గ్రేడ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. నిర్మాణ పనులకు సంబంధించి కుప్పం మండలానికి సంబంధించి 10 పాఠశాలలను సమగ్ర శిక్ష ఏపీసి, శాంతిపురం మండలంలోని 8 గుడిపల్లి మండలానికి సంబంధించి 7 పాఠశాలలను ఏపీఈడబ్ల్యుఐడీసీ రామకుప్పం మండలానికి సంబంధించి 10 పాఠశాలల పనులను పంచాయతీరాజ్ ఎస్ ఈ పర్యవేక్షించాలన్నారు ప్రతి పాఠశాలలో ఐదు తరగతి గదులు, ఐదు మంది ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. నిర్మాణం పనులకు రూ.10.36 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, పనులను ప్రారంభించి 100 రోజుల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. 35 పాఠశాలలకు కలిపి ఆరో ప్లాంట్, పాఠశాలకు సంబంధించిన తలుపులు, డెస్క్ లు వంటి సామాగ్రి కొనుగోలుకు కడ పిడి సమగ్ర శిక్ష ఏపిసిలు చర్యలు చేపట్టాలని తెలిపారు. మంజూరైన ప్రతి మోడల్ స్కూల్ నిర్మాణం పనులు ప్రారంభించి నిర్దేశ కాలం లోపల పూర్తి చేయాలని, 11 కాంపోనెంట్ సంబంధించి నాణ్యతలో రాజీ పడవద్దని సూచించారు. మంజూరైన నిర్మాణ పనుల వివరాలు, పనుల పురోగతి, నిర్మాణాలకు చేసిన ఖర్చుల వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని సమగ్ర శిక్ష ఏపీసీని ఆదేశించారు. మండలాలలో నిర్మాణాలు చేపట్టిన మోడల్ స్కూల్స్ ను ఆయా మండలాల ఎంఈఓ లు పరిశీలించి పనులను వేగవంతం చేయాలని నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్స్ కొనడానికి టెండర్స్ పిలవాలని తెలిపారు. నిర్మాణం పనుల్లో ప్రతి 25 శాతం పనులు పూర్తయిన వెంటనే పనులకు సంబంధించి ఎంబుక్కులను తయారుచేసి సమగ్ర శిక్ష ఏపీసీకి పంపాలని సూచించారు. అప్లోడ్ అయిన ప్రతి బిల్లుకు నగదు చెల్లించేలా చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కడా పిడి వికాస్ మర్మిత్, డీఈఓ వరలక్ష్మి, పిఓ ఎస్ఎస్ఏ మద్దిపట్ల వెంకటరమణ, ఈఈ ఎస్ఎస్ఏ మధుసూదన్ రావు, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ పిఆర్ డిపార్ట్మెంట్ ఇంజనీరింగ్ విభాగాలు, తదితరులు పాల్గొన్నారు.

# యూరప్ దేశాలలో ఉద్యోగ అవకాశాలు

**ఏపీఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో ఓవర్సీస్ ప్లేస్‌మెంట్స్**

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఓవర్సీస్ మాన్‌పవర్ కార్పొరేషన్ సంయుక్తంగా యూరప్ దేశాలలో ఉన్నత నైపుణ్య ఉద్యోగాల కోసం రిక్రూట్‌మెంట్ ప్రక్రియను చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా బల్గేరియా, అల్బేనియా దేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. **ఉపలబ్ధమైన ఉద్యోగాలు:** మెకానికల్ డిజైన్ ఇంజినీర్లు బల్గేరియా, ఫ్యాక్టరీ మెకానిక్స్ మరియు ఎలక్ట్రిషియన్లు అల్బేనియా . **విద్యా అర్హతలు :** మెకానికల్ డిజైన్ ఇంజినీర్ పోస్టులకు బి ఈ, బీ టెక్ మెకానికల్, 5-10 సంవత్సరాల అనుభవం,మెకానిక్ మరియు ఎలక్ట్రిషియన్ పోస్టులకు డిప్లొమా ఐటిఐ కనీసం 5 సంవత్సరాల అనుభవం, అభ్యర్థులు పురుషులు కావాలి, వయస్సు 45 సంవత్సరాలు లోపు వుంటాయి. **జీతం ఇతర ప్రయోజనాలు:** సుమారుగా 1.5 లక్షలు పైగా, ఉచితంగా నివాసం, భోజన భత్యం, రవాణా, ఆరోగ్య బీమా, కనీసం 2 సంవత్సరాల ఒప్పందం, రిక్రూట్‌మెంట్ ఫీజు 2 లక్షలు వీసా అండ్ ప్రయాణ ఖర్చులు కలుపుకొని వుంటాయి. **ఎంపిక విధానం:** టెక్నికల్ స్కిల్ అసెస్‌మెంట్ ఆధారంగా దరఖాస్తుకు చివరి తేదీ: 23 జూలై 2025, జత పరచవలసినవి, పాస్‌పోర్ట్,అనుభవ ధ్రువీకరణ పత్రాలు, విద్యా అర్హత సర్టిఫికెట్లు **దరఖాస్తు లింక్:** https://naipunyam.ap.gov.in/user-registration?page=program-registration, సీవీ పంపాల్సిన ఇమెయిల్: skillinternational@apssdc.in, వివరాల కోసం 9988853335, 8712655686, 8790118349, 8790117279 నంబర్లను సంప్రదించగలరు.

### ఘనంగా ప్రారంభమైన ఆండాళ్ అమ్మవారిది

# తిరువడిపురం ఉత్సవం

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శనివారం శ్రీ ఆండాళ్ అమ్మవారి తిరువడిపురం ఉత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఉత్సవ రోజుల్లో ఉదయం 6 నుండి 6.30 గంటల వరకు శ్రీ ఆండాళ్ అమ్మవారికి తిరుమంజనం, సాయంత్రం 5.30 నుండి రాత్రి 7 గంటల వరకు అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. జూలై 28న శ్రీ ఆండాళ్ అమ్మవారి శాత్తుమొర సందర్భంగా ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు శ్రీ గోవిందరాజస్వామివారు, శ్రీ ఆండాళ్ అమ్మవారి ఉత్సవ మూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీ గోవిందరాజస్వామివారు, శ్రీ ఆండాళ్ అమ్మవారిని అలిపిరికి ఊరేగింపుగా తీసుకెళ్లి అక్కడ ఆస్థానం నిర్వహిస్తారు. ప్రత్యేక పూజల అనంతరం అలిపిరి నుండి రామనగర్ క్వార్టర్స్ లోని గీతా మందిరం, ఆర్ఎస్ మాడ వీధి లోని శ్రీ విఖనసాచార్యుల ఆలయం, చిన్నజీయర్ మఠం మీదుగా ఊరేగింపు తిరిగి ఆలయానికి చేరుకుంటుంది. రాత్రి 8 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారి సన్నిధిలో శాత్తుమొర నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో వి.ఆర్.శాంతి, ఏఈవో భాస్కర నారాయణ చౌదరి ఇతర అధికారులు పాల్గొన్నారు.

### శానం బట్ల పంచాయతీలో ఇసుక అక్రమ తవ్వకాలతో

# సబ్‌స్టేషన్‌కు ముప్పు...

**చంద్రగిరి,మేజర్ న్యూస్:** చంద్రగిరి మండలం, శానం బట్ల పంచాయతీలో సబ్‌స్టేషన్‌కు ఆనుకుని ఉన్న స్వర్ణముఖి వంకలో జరుగుతున్న అక్రమ ఇసుక తరలింపు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఎద్దుల బండ్లతో ఇసుకను తరలించడం వల్ల సబ్‌స్టేషన్‌కు ముప్పు పొంచి ఉందని అక్కడి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంకలో ఇసుకను తొలగించడం వల్ల లోతు పెరిగి, వర్షాలు వచ్చినప్పుడు సబ్‌స్టేషన్‌లోకి వరద నీరు చేరే ప్రమాదం ఉంది. వరద ఉధృతి ఎక్కువగా ఉంటే, ఏకంగా సబ్‌స్టేషన్ కొట్టుకుపోయే అవకాశం ఉందని ఉద్యోగులు హెచ్చరిస్తున్నారు. ఇది విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగిస్తుంది. ఈ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి, అక్రమ ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని, సబ్‌స్టేషన్‌ను రక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సబ్‌స్టేషన్ ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పట్టణ పేదలను అభివృద్ధి చేయడమే తెదేపా లక్ష్యం

**– తెలుగుదేశం నేత నాగమల్లి దుర్గాప్రసాద్.**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బంగారు కుటుంబం పేదవారిని ధనికులుగా తీర్చిదిద్దే దిశగా రూప కల్పనే ఈ బంగారు కుటుంబం ముఖ్య ఉద్దేశ్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసు కున్నటు వంటి పి4 బంగారు కుటుంబం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి 23 వార్డు సచివాలయంలో తెలుగుదేశం పార్టీ యువనేత నాగమల్లి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పి 4 కార్యక్రమం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువ భాగాన ఉన్నటువంటి కుటుంబాలను ధనికులుగా తీర్చిదిద్దడమే ఈ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలియజేయడం జరిగింది, అదేవిధంగా ధనికులుగా ఉన్నటువంటి వ్యక్తులు పేదవారిని సంపన్నులు చేసే దిశగా ప్రయత్నం చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేయడం జరిగింది, శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి పట్టణంలో ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి వాడవాడలా తిరుగుతూ ఒక సంవత్సరం పరిపాలన గురించి శ్రీకాళహస్తి పట్టణంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి తెలియజేస్తూ వారి సమస్యలను ఎప్పటి కప్పుడు గుర్తించి వారికి సకాలంలో తగిన న్యాయం చేసే దిశగా అడుగులు వేయడం జరిగింది, అదేవిధంగా జరుగుతున్నటు వంటి అవినీతి అక్రమాలుపై ప్రత్యేక దృష్టి సారించి దళారీ వ్యవస్థను నిర్మూలన చేస్తూ నెలసరి ఆదాయం గణనీయంగా పెంచే దిశగా రూపకల్పన చేసి ప్రజలు మన్ననలు పొందామని తెలిపారు. ఈ సందర్భం మన ఎమ్మెల్యేకి దక్కిందని తెలియజేయడం జరిగింది. అధికారులను సమయత్వం చేస్తూ ముందుకు పోవడం జరిగింది, ప్రాంతీయ వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్యం కల్పించే దిశగా పర్యవేక్షణ చేస్తూ అధికారులకు సలహాలు, సూచనలు ఇస్తూ మెరుగైన వైద్యం కల్పించడం జరిగింది, శ్రీకాళహస్తి పట్టణం పరిసర ప్రాంతాల్లో రౌడీయిజ్యాన్ని అనగదొక్కే దిశగా రూపకల్పన చేసినటువంటి చరిత్ర శాసన సభ్యులు సుధీర్ రెడ్డిదే అని వృద్ధులు వికలాంగులు వితంతువులు పెంక్షన్లను సకాలంలో అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సందర్భంలో వాటిని సచివాలయం సిబ్బంది ద్వారా శాసన సభ్యులు సుధీర్ రెడ్డి ప్రతి మాసం పర్యవేక్షించడం, రాబోవు ఒకటి రెండు మాసంలో నూతన వచ్చే దిశగా రూపకల్పన చేయడం, అర్హులైన ప్రతి ఒక్కరికి అందే దిశగా సచివాలయం సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది, మెప్మా సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామాన్ని స్వర్ణాంధ్రతో పాటు స్వచ్ఛ్ ఆంధ్ర గా తీర్చిదిద్దండి



**పెనుమూరు... మేజర్ న్యూస్..** మండలంలోని ప్రతి మారుమూల గ్రామాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండల అభివృద్ధి అధికారి నీలకంటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం పై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పెనుమూరు బస్టాండ్ కూడా లేదా మానవహారంగా ఏర్పడి గ్రామాన్ని స్వచ్ఛ్ ఆంధ్ర తీర్చిదిద్దుకుంటామని ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాముల కావాలని ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీంతో జీవన ప్రమాణాలు పెంచడం, సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగులు వేయడం, పారిశుధ్యానికి ప్రాధాన్యత, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, ఇంకా కేంద్రం నిర్దేశించే లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన మనుషులు, స్వచ్ఛమైన మనసులు, స్వచ్ఛమైన పరిసరాలు, స్వచ్ఛమైన ఇళ్లు, కాలనీలు, ఊళ్లు అని అంతా గుర్తించాలని అన్నారు. ఇళ్లతో పాటు బహిరంగ ప్రదేశాలను, స్కూళ్లు, కాలేజ్ లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రార్థనా మందిరాలు, పరిశ్రమలు కూడా పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు ఎస్ఐ రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రభు కిరణ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు దాతల సహకారం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు దాతల సహకారం విద్యార్థులకు వరమని పెనుమూరు ఎస్సై రామచంద్రయ్య అన్నారు. శనివారం మండలంలోని పులికల్లు పంచాయతీలో అంగన్వాడి, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాతల సహకారంతో బ్యాగులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని, అదేవిధంగా గ్రామంలోని దాతలు సహకారంతో విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ కార్యక్రమం చేపట్టడం ఎంతో హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్ నాయుడు, చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షణ్ముఖ వర్మ, చిత్తూరు జిల్లా చేనేత కార్మికుల యూనియన్ అధ్యక్షుడు బాలాజీ, స్థానిక చేనేత కార్మికులు, అంగన్వాడి కార్యకర్తలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పులివర్తి నాని తల్లికి నివాళులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(జాప్) వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రవితేజ,లక్ష్మీపతిల ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా అధ్యక్షులు జాన్ బాబు,జిల్లా ఉపాధ్యక్షులు జ్ఞాన ప్రకాష్, ఈసీ మెంబర్లు లోకేష్ ,కరుణ కుమార్‌లు శనివారం పులివర్తివారిపల్లిలోచంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పులివర్తి నాని అమ్మ స్వర్గస్తులైన సందర్భంగా ఆమెకు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## నాయుడుపేటలో ఆదివారం విద్యుత్ అంతరాయం

**నాయుడు పేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణంలో ఆదివారం తుమ్మూరు 33/11కేవీ సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మత్తులు చేయడం కోసం ఉదయం9:00 గంటల నుంచి 1 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని నాయుడుపేట విద్యుత్ శాఖ ఏఈఈ ఎన్.శివశంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.నాయుడుపేట పట్టణం లోని తుమ్మూరు సబ్ స్టేషన్ నుండి వెళ్లే 11కెవి ఎల్ఐసి, ఓల్డ్ మార్కెట్ ఫీడర్ లలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.నాయుడు పేట పట్టణం,పాత ఎమ్మార్వో ఆఫీస్ ,భరత్ నగర్, ఎన్ఎస్ఆర్ కాలనీ, మంగపతినాయుడు నగర్, కుమ్మరివీధి, బేరిపేట, ఆర్ముగనగర్, రజకుల కాలనీ, మార్కెట్ వీధి,శివాలయం వీధి,గవర్నమెంట్ హాస్పిటల్,దర్గా రోడ్, రాజ గోపాల పురం,శ్రీరామ్ నగర్,అశోక్ నగర్,అగ్రహార పేట,బజార్ వీధి, గిండివారితోట, గరిడి వీధి,గిండివారి తోట, ఆర్టీసీ బస్టాండ్,గవర్నమెంట్ హాస్పిటల్ వీధిలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. పట్టణ ప్రజలు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## కట్టా వీరయ్యకు ఘన నివాళులు

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని తల్వాయిపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కట్టా బాలసుబ్రమణ్యం తండ్రి కట్టా వీరయ్య అనారోగ్యంతో శనివారం తుదిశ్వాస విడిచారు. సమాచారం అందుకున్న సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య,మాజీ ఎన్‌డిసిబి చైర్మన్ రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తల్వాయిపాడు గ్రామానికి చేరుకొని కట్టా వీరయ్య మృతదేహానికి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.వారి వెంట ఎంపిపి పోలంరెడ్డి శేఖర్ రెడ్డి,రాష్ట్ర వైఎస్ఆర్సిపి జనరల్ సెక్రెటరీ మద్దాలి సోమశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## సీఎం చంద్రబాబుకు వీడ్కోలు

**రేణిగుంట మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు పలికిన టీడీపీనాయకులు, అధికారులు. శనివారం తిరుపతి పర్యటనలో స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరి వెళ్లారు. వీరికి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, టిడిపి నాయకులు శ్రీధర్‌వర్మ వీడ్కోల్ పలికారు.



## యాళీ వాహనంపై చెంగల్వుని వైభవం

**శ్రీకాళహస్తీ రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలోని చెంగల్వరాయ స్వామి ఆలయంలో జరుగుతున్న ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల్లో శనివారం స్వామి వారు వల్లి దేవసేన సమేతంగా యాళీ వాహనంపై విహరించారు. ఆలయ అలంకార్ మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేష అలంకరణలు చేశారు. సర్వాలంకార భూషితులైన స్వామి అమ్మవార్లును యాళీ వాహనంపై అధిరోహింప చేశారు. అనంతరం స్వామి వాళ్ళు చతుర్మాడా వీధుల్లో విహరించారు. భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## ఘనంగా మదర్ థెరిసా ఎంసీఏ కళాశాలలో గాడ్యుయేషన్‌డే

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు సమీపంలోని మదర్ థెరిసా ఎంసీఏ కళాశాలలో2023-25 సంవత్సరపు విద్యార్థులకు ఘనంగా గ్యాడువేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం.రవీంద్రబాబు తెలిపారు. 2023-25 సంవత్సరపు విద్యార్థులు తమ రెండు సంవత్సరాల ఎంసీఏ కోర్సు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఉత్సవాలను జరిపారని ఈ కార్యక్రమంలో కోర్సు పూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు మెమెంటోలను అందించామని ఎం. రవీంద్రబాబు తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కార్యక్రమాలను గురించి తగిన సలహాలు సూచనలు చేశారని విద్యార్థులు ప్రసంగిస్తూ గత రెండు సంవత్సరాలలో కళాశాల తమకు అందించిన కార్యక్రమాల వల్ల115 మంది విద్యార్థులతో సుమారు105 మంది ఉద్యోగాలు పొందారని కళాశాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంబరాల్లో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం రవీంద్రబాబు తో పాటు కళాశాల చైర్మన్



ఎంఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, డాక్టర్ రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రభాకర్ నాయుడు, హెచ్ఓడి మురళీమోహన్, అధ్యాపకులు, సీనియర్ జూనియర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంగళ్ పాండే జన్మదిన వేడుకలు



**పలమనేరు మేజర్‌న్యూస్:** స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం మంగళ్ పాండే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేపట్టారు. బిజెపి పార్టీ నాయకులు మాట్లాడుతూ మంగళ పాండే (మరణం 8 ఏప్రిల్ 1857) ఒక భారతీయ సైనికుడు, అతను 1857 భారత తిరుగుబాటుకు దారితీసిన సంఘటనలలో కీలక పాత్ర పోషించాడు. ఈ తిరుగుబాటు తూర్పు ఇండియా కంపెనీ రద్దుకు బ్రిటిష్ రాజ్ ప్రారంభానికి దారితీసింది. అతను బెంగాల్ ఇండియన్ ఇన్ఫాంట్రీ 34 వ రెజిమెంట్ లో ఒక సైనికుడు. 1984 లో భారత రిపబ్లిక్ అతని జ్ఞాపకార్థం ఒక తపాలా స్టాంపును విడుదల చేసింది. అతని జీవితం చర్యలు అనేక భారతీయ చలనచిత్ర నిర్మాణాలలో కూడా చిత్రీకరించబడ్డాయి శ్రీ మంగల్ పాండే గారి గురించి ఆర్ఎస్ఎస్ శ్రీనివాసులు పూర్తి పాఠాన్ని కార్యకర్తలకు తెలియజేశారు. పాట రూపంలో కూడా వారిని అభినందించారు. శ్రీ మంగళ్ పాండే బ్రిటిష్ వారిపై యుద్ధాన్ని ప్రకటించిన స్వాతంత్ర సమరయోధుడు శ్రీ మంగళ్ పాండే గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అబ్బూరి తాతయ్య, అబ్బూరి రమాదేవి, రామచంద్ర, ఈశ్వరయ్య, శరవణ, వెంకటాద్రి, ఆంజనేయులు, శ్రీనివాసులు, జగదీశ్వర, చిన్నబ్బా, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### ఉయ్యాల ప్రవీణ్‌కు

## జనసేన నేతల సన్మానం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:**

నాయుడుపేట అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా నియమితులైన సూళ్లూరుపేట నియోజవర్గ ఇన్చార్జ ఉయ్యాల ప్రవీణ్‌ను పలువురు జనసేన పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. శనివారం పలువురు జనసేన పార్టీ నాయ కులు ఉయ్యాల ప్రవీణ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. నెల్లూరు నగర జనసేన పార్టీ అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తీగల చంద్రశేఖర్, ఆత్మకూరు నియోజకవర్గం ఇంచార్జ నల్లిశెట్టి శ్రీధర్, కోవూరు నియోజకవర్గం ఇంచార్జ్ చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, గూడూరు నియోజకవర్గం ఇంచార్జ మోహన్,జిల్లా కార్యదర్శి షేక్ అలియా, నెల్లూరు నగరప్రధాన కార్యదర్శి శనివారపు అజయ్ బాబు ఉయ్యాల ప్రవీణ్‌కు శాలువాలు కప్పి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.




## పల్లె ప్రజల సమస్యలపై బి.వి.ఎం శివ శంకర్ స్పందన

### తక్షణ పరిష్కారాన్ని డిమాండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గంలో పల్లె పల్లెకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి.వి.ఎం. శివశంకర్ శనివారం బైరెడ్డిపల్లె మండలంలోని తిమ్మయ్య గారిపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ వారి విన్నపాలను అధిక గంభీరతతో ఆలోకించారు. గ్రామంలో ఎదురవుతున్న ప్రధాన సమస్యలుగా తాగునీటి, (సీసీరోడ్లు) లేకపోవడం రోడ్ల కిరువైపులా కలువలు (డ్రైనేజీ) లేకపోవడం విద్యుత్ వీధిలైట్ల అందుబాటులో లేకపోవడం అలాగే అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాలలు తగిన ప్రమాణంలో లేకపోవడం గుర్తించారు. శివశంకర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో అభివృద్ధికి కావలసిన మౌలిక వసతులు పూర్తిగా నిర్లక్షించబడ్డాయి. ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చిన్న పిల్లల విద్యను ఆపేయబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకుముందు లేని విధంగా గ్రామానికి సమీపంలో 20 చెట్లు అడవి ఏనుగుల దాడిలో నాశనం కావడం గ్రామస్థుల్లో ఆందోళన కలిగించిందన్నారు. శివ శంకర్ ఈ విషయాన్ని కూడా తీవ్రంగా పేర్కొంటూ అటవి అధికారులు తక్షణం స్పందించి గ్రామాన్ని రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున వారు ప్రభుత్వం వద్దకు ఈ సమస్యలపై ప్రత్యేక నివేదిక పంపిస్తున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని పలమనేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బివిఎం శివ శంకర్ తెలిపారు.



## బండారుపల్లిలో భక్తకన్నప్ప కంటి వైద్య శిబిరం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని బండారుపల్లి గ్రామంలో ఆదివారం శ్రీకాళహస్తి విద్యాప్రకాశానందగిరి స్వామీజీ వారిచే స్థాపితమైన శుక బ్రహ్మాశ్రమం శ్రీభక్త కన్నప్ప కంటి ఆసుపత్రి వారు ఎస్ఎస్ఎఫ్ జిల్లా ధర్మ ప్రచారక్ అయిన దొర కుమార్ కోఆర్డినేటర్‌గా బండారుపల్లి గ్రామ ప్రజలకు ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని కంటి సమస్యలు చూపించుకుని విజయవంతం చేశారు. గ్రామానికి సంబంధించిన ఎస్ఎస్ఎఫ్‌సి ఏర్పేడు మండల కన్వీనర్ గుండ్ల కాటయ్య, విహెచ్పి సభ్యులు నాదముని, లాయర్ మహేశ్వరి, బత్తిరెడ్డి, బత్తి శెట్టి పాల్గొని జయప్రదం చేశారు.



## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కార్యాలయం ప్రారంభం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలంలోని పచ్చికాపలంలో శనివారం బహుజనసమాజ్ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ విశ్రాంతి జడ్డి పెనుమూరుగుర్రప్ప ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రమేష్, ఉపాధ్యక్షులు పాముల సెంథిల్ కుమార్, అధ్యక్షులు హరిబాబు, కన్వీనర్ భానుచంద్ర, చిరంజీవి, వెదురుకుప్పం మండల అధ్యక్షుడు సత్తివేలు పాల్గొన్నారు.



## కె.జి.బి.విల అభివృద్ధిపై అవగాహన సదస్సు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లాలో గల 8 కె.జి.బి.విలలో ప్రిన్సిపాల్స్‌తో సమగ్ర శిక్ష కార్యాలయం నందు సమీక్షా సమావేశము జరిగినది. ఈ సమావేశంలో అడ్మిషన్స్, విజయపథం కార్యక్రమం, విద్యాశక్తి రెమిడియల్ తరగతులు, కాల నిర్ణయ పట్టిక, సివిల్ వర్క్స్, ఎస్ఆర్‌టి వివిఎం కిట్స్, వాటర్ ట్యాంక్ క్లీనింగ్, గ్రీన్‌పాస్ పోర్ట్స్, రికార్డ్స్ మెయింటినెన్స్ అను అంశాలపై జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష, చిత్తూరు వారు రివ్యూ నిర్వహించారు. ప్రతి తరగతిలో పరీక్షల్లో మొదటి, రెండు, మూడవ ర్యాంకు వచ్చిన వారి ఫోటోను ఆ తరగతి లో ప్రదర్శించాలని. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ తరగతులలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వెంకటరమణ, జీసీడీఓ కేజీబీవి ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.



## మనుషుల్లో కరువైన ఆప్యాయత జంతువుల్లో

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోటలో ఓ శునకం లేగదూడకు పాలిచ్చిన దృశ్యం ఆప్యాయతకు కేర్ ఆఫ్ లా కనువిందు చేసింది.వివరాల్లోకి వెళితే వి.కోట మండలం, గోనుమాకులపల్లి గ్రామానికి చెందిన అంబరీష్ తన ఇంటివద్ద పాడిపశువుల పెంపకంతో పాటు ఓ శునకాన్ని పెంచుకుంటున్నారు.ఈ మధ్య కాలంలో శునకం ప్రసూతి చెందగా తన పిల్లలతో పాటు అక్కడే పెరుగుతున్న లేగదూడకు సైతం పాలు తాపించి ఆకలి తీర్చుతూవుంది. జంతువుల్లో ఉన్న ఈ ఆప్యాయత.. బంధాలు మరచి కులమతాలు, రాజకీయ భావాలు పేరుకుపోయి కొట్టుకుంటున్న మనుషుల్లో కరువైందని ఈ దృశ్యాన్ని చూస్తే అవగతం అవుతుంది.



## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న సీఎం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:**

తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు. శనివారం తూకివాకం వద్ద స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయనకు తెదేపా సీనియర్ నాయకులు చెర్లోపల్లి సుబ్రమణ్యం రెడ్డి స్వాగతం పలికారు.



## ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేయాలి

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం ఎంపీడీవో కార్యాలయంలో తొట్టంబేడు మండల పరిషత్ సర్వసభ సమావేశం ఎంపీపీ ఉన్నం నిర్మల వాసుదేవ నాయుడు అధ్యక్షతన సమావేశం జరిగింది. పలు శాఖ అధికారులు మాట్లాడుతూ మీమీ పంచాయతీలలో సమస్య లుంటే మా దృష్టికి తీసుకొస్తే పైఅధికారులు దృష్టి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులపై, అదేవిధంగా ఉపాధి హామీ అధికారులను నిలదీశారు. తొందరలో సమస్యలు పరిష్కరిస్తామని వారికి సర్ది చెప్పారు. ఎంపీపీ మాట్లాడుతూ ఈ సమావేశంలో అధికారులకు పంచాయతీ అభివృద్ధిపై సర్పంచులు. ఎంపీటీసీలు సమావేశంలో చెప్పిన సమస్యలపై దృష్టి పెట్టి తొందరగా సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సర్వసభ సమావేశంలో ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మండలం వైస్ ఎంపీపీలు మల్లికమ్మ, గెరటారెడ్డి, కో ఆప్షన్ నెంబర్, ప్రేమ్ కుమార్, ఆయా శాఖ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.



# నగిరి ప్రజలకు రోజా చేసింది శూన్యం : జడ్పీటీసీ



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** 2014 నుంచి19 వరకు ఎమ్మెల్యేగా, 2019 నుండి 2024 వరకు ఏపీఐఐసీ చైర్మన్,ఏపీ టూరిజం మంత్రిగా పనిచేసిన ఆర్కే రోజా నగిరి నియోజకవర్గ ప్రజలకు చేసింది శూన్యమని వడమాలపేట జడ్పిటిసి సభ్యుడు మురళీధర్ రెడ్డి ఆరోపించారు.శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 వరకు 12వేల రూపాయల అద్దె ఇంట్లో ఉన్న రోజా.. నేడు వందల కోట్ల ఆస్తి ఎలా సంపాదించిందో నగిరి ప్రజలందరికీ తెలుసు అన్నారు.ఆమె,ఆమె కుటుంబం అభివృద్ధి చెందిందే తప్ప నగరి నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.ప్రస్తుత నగిరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ గాల్లో గెలిచాడని అవాకులు,చవాకులు పేలుతోంది.2024లో భాను ప్రకాష్ 45 వేల ఓట్లకు పైగా మెజారిటీ తో గెలవడం జరిగిందన్నారు. 2019లో అదే రోజా 2780 ఓట్లతో గెలిచిన సంగతి గుర్తు చేసుకోవాలన్నారు. వడమాల పేట మండలంలోని 3300 ఓట్లు రాకపోతే ఎమ్మెల్యేగా ఆమె గెలిచేదా అని ప్రశ్నించారు.మంత్రిగా ఉన్నంతకాలం నగిరి నియోజకవర్గంలో రోజా అలాగే తన ఇద్దరు అన్నదమ్ములు వాటాలు పంచుకున్నట్లు నియోజవర్గాన్ని పంచుకుని వందల కోట్లు దండుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఏడాది పాలనలో నియోజకవర్గానికి ఎమ్మెల్యే భాను ప్రకాష్ జడ్పీ నిధులు 140 కోట్లు తీసుకురావడం జరిగింది అన్నారు. రెండువేలకు కూడా పాలు మారలేదని భాను ప్రకాష్ అన్నాడని,తనను అవమానపరిచాడని రోజా నానా యాగి చేస్తోంది.వాస్తవానికి భాను ప్రకాష్ చెప్పింది అక్రమ వసూలు చేయడంలో భాగంగా మీ ఇద్దరు అన్నలు 2000 రూపాయలు కూడా వదులుకోకుండా తీసుకున్నారని భాను చెప్పారు.ఇందులో ఆమెను ఎక్కడ అవమానం చేశారని నిలదీశారు.నగిరి నియోజకవర్గంలో నీ హయాంలో ఎంత అభివృద్ధి చేశావు,ప్రస్తుతం కూటమిపాలనలో భాను ప్రకాష్ ఎంత అభివృద్ధి చేశాడో..బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ రోజాకు సవాల్ విసిరారు.

## ప్లాస్టిక్ బాటిల్ సేకరణ కేంద్రం ఏర్పాటు

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర"




కార్యక్రమంలో భాగంగా శనివారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గాంధీ సర్కిల్ బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ బాటిళ్ల సేకరణ కేంద్రాన్ని కమిషనర్ పి నరసింహ ప్రసాద్, చిత్తూరు 1వ పట్టణ సీఐ మహేశ్వర, ఎంహెచ్వో డా.పి.లోకేష్‌లు ప్రారంభించారు. వారు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు, స్థానిక దుకాణదారులకు, మార్కెట్లోని ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించి క్లాత్ బ్యాగులను వినియోగించాలని, ప్లాస్టిక్ బాటళ్లకు ప్రత్యామ్నాయాన్ని ఉపయోగించాలని అవగాహన కల్పించారు. వాడేసిన ప్లాస్టిక్ బాటలను, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్లపై, కాలువల్లో పడేయడం వల్ల నీటి ప్రవాహానికి అడ్డుగా మారుతోందన్నారు. ప్లాస్టిక్ బాటిల్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సేకరణ కేంద్రంలో వేయాలని అవగాహన కల్పించారు. ఇలాంటివే నగరంలో మరో ఐదు ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేస్తామన్నారు. ఇదే సమయంలో కాలువల్లో వచ్చే ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం కోసం నగరంలోని 13 ప్రాంతాల్లో ఐరెన్ మెస్ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సీఎంఎం వెంకటరమణ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే పీ4-ఎంపీడీఓ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమం పేదరిక నిర్మూలన కోసమే చేపట్టడం జరుగుతోందని వెదురుకుప్పం ఎంపీడీఓ ఎల్.పురుషోత్తం అన్నారు. వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయంలో పీ4 కార్యక్రమం పై ఎంపీడీవో అధ్యక్షతన అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ పేదరిక నిర్మూలన, సమాజాభివృద్ధికి మౌలిక సదుపాయాలు, విద్య,వైద్యం అందించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సంపద అధికంగా ఉన్న కుటుంబీకులు అట్టడుగున్న కుటుంబాలకు అండగా నిలబడదమే పీ 4 కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని ఆయన అన్నారు. ఐ వి ఆర్.ఎస్ సర్వే గురించి అవగాహన కల్పించాల్సిందిగా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం పచ్చికాపలంలో జరుగుతున్న చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఎంపీడీవో తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో కోదండరామిరెడ్డి, పీ 4 ప్రోగ్రాం శిక్షకురాలు మాధురి, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై సీఎంకు వినతి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** శనివారం తిరుపతి పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జి 3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో కలిశారు. విద్యుత్ సంస్థలోని కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం సుధాకర్



తమ సమస్యల గురించి సీఎంతో మాట్లాడుతూ..2022 వేతన స్థానంలో విరిగిన జీతభత్యాలకు సంబంధించిన అరియర్స్‌ను వెంటనే చెల్లించాలన్నారు. పాత సర్వీస్ ఇన్సెంటివ్ విధానాన్ని పునరుద్ధరించి ప్రతి 10,15, 20 ఏళ్ల అనుభవానికి సర్వీస్ ఇన్సెంటివ్ ఇవ్వాలని తెలిపారు. 25 నుంచి 30 సంవత్సరాలు సేవల అనంతరం రిటైర్ అవుతున్నటువంటి కార్మికులకు కనీసం గ్రాడ్యుటీ ఇవ్వాలని కోరారు. విద్యుత్ ప్రమాదాల్లో మరణిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మెడికల్,రిస్క్ కవరేజీలు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వర్తింపచేయాలన్నారు. ఈపీఎఫ్ రికవరీని గ్రాస్ జీతంపై చేయడం ద్వారా కార్మికుల కుటుంబాలకు ఎక్కువ ప్రయోజనాలు అందేలా చేయాలన్నారు.జెన్కో, ట్రాన్స్కో, డిస్కం విభాగాల్లో సమాన జీతాలు అమలు చేయాలన్నారు. మూడు దశాబ్దాలుగా అంకితభావంతో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించి సంస్థలో విలీనం చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించడం ఆనందంగా ఉందన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను రక్షించడానికి తమ అసోసియేషన్ తరపున అంకితభావంతో పోరాటం కొనసాగించనున్నట్లు సుధాకర్ స్పష్టం చేశారు.